విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 328 | మంగళవారం 14 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 328 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 14 TUESDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00

# నారావారిపల్లెలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరం



నారావారిపల్లె:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి నారా లోకేష్, నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర, బాలకృష్ణ చిన్నల్లుడు ఎంపీ శ్రీభరత్, చిన్నకుమార్తె తేజస్వినితో పాటు పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామానికి చెందిన చిన్నారులు, మహిళలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులకు బెలూన్ బ్లాస్టింగ్ (కాలికి బెలూన్ కట్టి తొక్కడం), గేమ్ గన్నీబ్యాగ్స్ (గోనె సంచుల్లో నిల్చుని పరిగెత్తడం) వంటి ఆటల పోటీలను సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్‌బాబు ప్రారంభించి తాను కూడా పాల్గొన్నారు. చిన్నారులు ఆటలు ఆడుతున్న సమయంలో సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులు ఆసక్తిగా తిలకించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని సీఎం అభినందించారు. అందరినీ ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని వారి పేరు, ఏం చదువుతున్నారు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలందరికీ బ్యాగులను



బహుమతిగా అందించారు. మహిళలకు భువనేశ్వరి, బ్రాహ్మణి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతితో పాటు పాల్గొన్నవారందరికీ బహుమతులు అందించారు. అనంతరం పలువురు బాధితులు, దివ్యాంగులు, వృద్ధులు తమ సమస్యలపై సీఎంకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే పులివర్తి నాని, నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఆ ఉద్యోగులకు సంక్రాంతి సెలవు పొడిగించిన ఏపీ ప్రభుత్వం

అమరావతి : ప్రభుత్వరంగ బ్యాంకులకు సంక్రాంతి సెలవుల విషయంలో ఏపీ సర్కార్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకు ఉద్యోగులకు మరో రోజు సెలవు పొడిగించింది. ఈ మేరకు సోమ వారం నాడు ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 2025 ప్రభుత్వ సెలవుల్లో ఏపీ ప్రభుత్వరంగ బ్యాంకులకు జనవరి 14న మాత్రమే సంక్రాంతి సెలవుగా ప్రకటించారు. కనుమ రోజు (బుధవారం) బ్యాంకులు య థావిధిగా పనిచేయాలి. దీంతో ఏపీ సర్కార్‌ను యునైటెడ్ ఫోరం ఫర్ బ్యాంక్ యూనియన్స్, ఏపీ స్టేట్ యూనియన్ ఎల్లుండి కనుమ నాడు కూడా సెలవు ప్రకటించాలని విన్నవించాయి.యూనియన్ల అభ్యర్థ నకు సానుకూలంగా స్పందించిన ఏపీ ప్రభుత్వం... బ్యాంకులకు అద నంగా మరో రోజు కూడా సెలవును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో గతేడాది డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నెం.2116ను సవరించి, ఈరోజు కొత్తగా జీవో నెం. 73ను ప్రభుత్వం విడుదల చేసింది.

## తగ్గేదేలే..! శీతాకాలమైనా బోర్డర్ లోనే బలగాలు-తేల్చేసిన ఆర్మీచీఫ్..!

న్యూఢిల్లీ :భారత్-చైనా మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు గతంతో పోలిస్తే బాగా తగ్గాయి. కరోనా సమయంలో ఇరు దేశాల బలగాల మధ్య బాహాబాహీకి దారి తీసి సైనికులు చనిపోయిన పరిస్థితుల నుంచి ఇప్పుడు సరిహద్దుల్లో శాంతియుత పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఇరు దేశాలూ చర్చల ద్వారా సరిహద్దుల్లో బలగాల్ని ఉపసంహరించాయి. అయితే ఓ హద్దు వరకూ మాత్రం బలగాల మోహరింపులు కొనసాగు తున్నాయి. ఈ నేపథ్యంలో శీతాకాలంలో బలగాలను వెనక్కి రప్పిస్తారన్న చర్చ జరుగుతోంది.దీనిపై స్పందించిన ఆర్మీచీఫ్ ఉపేంద్ర ద్వివేదీ వివరణ ఇచ్చారు. చలికాలంలో ఉత్తర సరిహద్దు వెంబడి సైనికుల సంఖ్యను తగ్గించాలని భారత్ చూడటం లేదన్నారు. చైనాతో చర్చల ఫలితాల ఆధారంగా వేసవి విస్తరణను సమీక్షిస్తామని భారత ఆర్మీ చీఫ్ వెల్లడించారు. నాలుగేళ్ల క్రితం సరిహద్దు ఘర్షణల వల్ల 20మంది భారతీయ, నలుగురు చైనా సైనికులు చనిపోయారు. దీని తరువాత కొత్త ఘర్షణలను నివారించడానికి లడఖ్‌లోని సరిహద్దులో రెండు వైపులా పెట్రోలింగ్ నిలిపివేశారు. అదే సమయంలో పదివేల మంది కొత్త బలగాలు, సైనిక సామగ్రిని గడ్డకట్టే పర్వత ప్రాంతానికి దగ్గరగా తరలిస్తున్నారు.ఆ తర్వాత బలగాల ఉపసంహరణ చేపట్టారు. వాస్తవా నికి శీతాకాలపు మోహరింపుల్లో దళాల సంఖ్య తగ్గిస్తారు. అయితే తాము ప్రస్తుతానికి బలగాలను వెనక్కి రప్పించడం లేదని ఆర్మీచీఫ్ వెల్లడించారు. చైనాతో తదుపరి చర్చల ఆధారంగా భవిష్యత్ నిర్ణయాలు ఆధారపడి ఉంటాయన్నారు. అలాగే తూర్పు లడఖ్ లోని దేప్సాంగ, డెమ్‌చోక్‌లలో సాంప్రదాయ ప్రాంతా లలో



పెట్రోలింగ్ ప్రారంభించినట్లు ఆర్మీ చీఫ్ తెలిపారు.

## జమ్మూకశ్మీర్‌లో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోదీ జమ్మూ కశ్మీర్ లోని గాందర్‌బల్ జిల్లాలోని జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారం భించారు. ఆ తర్వాత టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు.




శ్రీనగర్ -లేహ్ జాతీయ రహదారిపై సోన్ మార్గ్ ప్రాంతంలో రూ.2,700 కోట్లతో ఈ జడ్ మోడ్ సొరంగాన్ని నిర్మించారు. కొండచరియలు, మంచు కారణంగా రాకపోకలకు సమస్యగా మారడంతో ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఇది సముద్రమట్టానికి 8,650 అడుగుల ఎత్తులో ఉంది. ఈ సొరంగం ఆరున్నర కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 2015లో ప్రారంభమైన దీని నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి.

## ప్రధాని మోదీని ఆకాశానికి ఎత్తేసిన జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా

న్యూఢిల్లీ : జమ్ముకశ్మీర్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా గాందర్ బల్ జిల్లాలో నిర్మించిన జడ్ మోడ్ టన్నెల్ ను ప్రధాని మోదీ ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రసంగిస్తూ ప్రధాని మోదీపై ప్రశంసల జల్లు కురిపించారు. ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ మీరు నెరవేస్తున్నారని కొనియాడారు. కశ్మీర్-ఢిల్లీల మధ్య అంతరాన్ని తగ్గించారని చెప్పారు. ఈ సొరంగ మార్గాన్ని మీరు ప్రారంభించడం మా అదృష్టమని అన్నారు. ఈ ప్రాజెక్టులో ఎన్నో అడ్డంకులు ఉన్నాయని... కానీ మీరు, నితిన్ గడ్కరీ ఈ పనిని వేగంగా పూర్తి చేశారని కితాబిచ్చారు. సొరంగ మార్గం పూర్తి కావడం



వల్ల ఇకపై సంవత్సరం పొడవునా ఇక్కడకు పర్యాటకులు వస్తారని చెప్పారు. మారుమూల ప్రాంతాలకు సై తం ప్రజలు చేరుకునే వీలు కలి గిందని అన్నారు. సోనామార్గ్ కు కూడా చాలా మంది వస్తారని చెప్పారు. జోజిలా సొరంగ మార్గం పనులు కూడా వేగం గా జరుగుతు న్నాయని అన్నా రు.మోదీ కృషి వల్ల సరిహ ద్దుల్లో శాంతి నెలకొందని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఇప్పుడు జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతు న్నాయని చెప్పారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు, రిగ్గింగ్ లు జరిగినట్టు ఫిర్యాదులు రాలేదని తెలిపారు. ఈ ఘనత మోదీకి, ఎన్నికల కమిషన్ కు చెందుతుందని చెప్పారు. జమ్మూకశ్మీర్ కు పూర్తి రాష్ట్ర హోదా ఇవ్వడం గురించి కూడా ఆలోచించాలని ప్రధానిని కోరారు.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు

తిరుపతి తిరుమల తిరుపతి దేవస్థానంలో కీలకమైన బోర్డు, అధికారులకూ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారంపై ఛైర్మన్ బీఆర్ నాయుడు ఇవాళ స్పందించారు. తిరుపతిలో భక్తుల తొక్కిసలాటకు వీరి మధ్య విభేదాలే కారణమన్న ఊహాగానాలపైనా మాట్లాడారు. సోషల్ మీడియా వార్తల్ని నమ్మొద్దంటూ భక్తులకు ఓ సలహా కూడా ఇచ్చారు. తిరుపతి తొక్కిసలాట ఘటన తర్వాత చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో ఛైర్మన్ బీఆర్ నాయుడు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.తిరుపతిలో భక్తుల తొక్కిసలాట తర్వాత అక్కడ పర్యటించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం ఛైర్మన్, ఈవో సమన్వయ లోపంపై మాట్లాడారు. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య గ్యాప్ వల్లే తొక్కిసలాట జరిగిందా అన్న చర్చ మొదలైంది. దీనిపై ఇవాళ మరోసారి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు స్పందించారు. తమ మధ్య గ్యాప్ ఉందన్న ప్రచారాన్ని వీరిద్దరూ ఖండించారు.టీటీడీ బోర్డుకూ, ఈవోకు మధ్య విబేధాలున్నాయన్న ప్రచారాన్ని



ఛైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. బోర్డుకూ, అధికారులకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదన్నారు. దీనిపై సోషల్ మీడియాలో వచ్చే వార్తల్ని నమ్మొద్దని భక్తుల్ని కోరారు. మీడియాలోనూ వాస్తవాలు తెలుసుకోకుండా వార్తలు ప్రచురించవద్దని బీఆర్ నాయుడు సూచించారు. అందరూ కలిసి సమన్వయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.మరోవైపు టీటీడీ ఈవో శ్యామలరావు కూడా టీటీడీలో ఎలాంటి సమన్వయ లోపం లేదని క్లారిటీ ఇచ్చారు. టీటీడీలో ఛైర్మనే కీలకమని, బోర్డు నిర్ణయాల్ని అధికారులు అమలు చేస్తారనన్నారు. మరోవైపు తిరుపతి వైకుంఠ దర్శనం టోకెన్ల కోసం భక్తుల్ని అనుమతించే విషయంలో కొన్ని లోపాలు జరిగాయని శ్యామలరావు అంగీకరించారు. అయితే ఛైర్మన్ కూ, తనకూ మధ్య ఎలాంటి విభేదాలు లేవన్నారు. తాను ఎవరితోనూ అమర్యాదగా మాట్లాడనని ఈవో స్పష్టం చేశారు. తొక్కిసలాట వంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

### రాజశేఖరరెడ్డి బతికున్నా కూడా...

## రాష్ట్ర విభజనపై కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

అమరావతి: దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి బతికుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగుండేది కాదని... రాష్ట్ర విభజనను ఆయన అడ్డుకుని ఉండేవారని చాలా మంది భావిస్తుంటారు. అయితే, ఈ విషయంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజశేఖరరెడ్డి ఉంటే రాష్ట్ర విభజన జరిగి ఉండేది కాదని చాలా మంది అనుకుంటూ ఉంటారని... కానీ, రాష్ట్ర విభజనకు వ్యతిరేకం కాదు అనే తీర్మానాన్ని రాజశేఖరరెడ్డి హయాంలోనే కాంగ్రెస్ అధిష్ఠానం పెట్టించాలని చూసిం దని కిరణ్ కుమార్ రెడ్డి సంచలన విషయాన్ని వెల్లడించారు. 2014లో జరిగిన రాష్ట్ర విభజన 2009లోనే జరగాల్సిందని చెప్పారు. తాను చీఫ్ విప్ గా ఉన్నప్పుడు రాజశేఖరరెడ్డి పిలిచి... 'మనం తెలంగాణ రాష్ట్రానికి అనుకూ లం' అనే



తీర్మానాన్ని అసెంబ్లీలో పెట్టాలని చెప్పా రని తెలి పారు. ఎన్నికల ముందు మనం ఈ తీర్మానాన్ని పెడితే మనం ఓడిపోతామని ఆయనతో తాను చెప్పా నని... 'నా చేతుల్లో ఏమీ లేదు. రాష్ట్ర విభజన చేయాలని ప్రణబ్ ముఖర్జీ చెప్పారు' అని ఆయన తనతో అన్నారని చెప్పారు. దీంతో తాము ప్రణబ్ ముఖర్జీతో మాట్లాడామని... 'మేము తెలం గాణకు అనుకూలం' అనే తీర్మా నాన్ని 'మేము తెలంగాణకు వ్యతిరేకం కాదు' అని మార్చి పెట్టామని వెల్లడించారు. రాష్ట్ర విభజన జరగదనే తాము అనుకున్నామని... దురదృష్టవశాత్తు రాష్ట్రం విడిపోయిందని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. వైఎస్ ఉన్నా విభజన ఆగేది కాదని చెప్పారు.

# సంక్రాంతి పండుగ అందరూ ఘనంగా చేసుకోవాలి



విజయవాడ:: తెలుగు వారి పెద్ద పండుగైన సంక్రాంతిని రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు కమలా లక్ష్మీ దంపతులు రంగ రంగ వైభవంగా విజయవాడలోని తమ స్వగృహము నందు నిర్వహించారు మొదటిగా మంత్రివర్యుల పుణ్య దంపతులు భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించి గంగిరెడ్డిల భస్వన్న విన్యాసాలు తిలకించి భస్వన్న ఇచ్చే గౌరవ వందనం స్వీకరించి తిలకించారు అనంతరం కమలా లక్ష్మీ గారు గాలి పాతంగులను గాలిలోకి వదిలి రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర మంత్రివర్యుల దంపతులుతదనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూతెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గారు పేర్కొన్నారు. సంవత్సరం మొట్ట మొదటిగా వచ్చే పండుగ సంక్రాంతి అని,ఇది రైతుల పండుగ అన్నారు.సాంప్రదాయాలు, అచారాలు మనదేశ సంపదని వాటిని గుర్తు చేసేదే ఈ సంక్రాంతి పండుగ అని మంత్రి గారు పేర్కొన్నారు. సూర్య భగవానుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. సూర్య భగవానుడు ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలంటే సకాలంకో వర్షాలు కురవాలి ప్రకృతి సహకరించాలని దానికి ఆ సూర్య భగవానుడి కరుణా కటాక్షం ఉండాలని అన్నారు సూర్య భగవానుడి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలన్నారు. భగవంతుని చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు. సంక్రాంతి సందర్బంగా దేవుళ్ళ అందరి ఆశీస్సులతో మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు.నూజివీడు నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న అన్నారు. రానున్న 3 సంవత్సరాల్లో అమరావతిలో దేశంలో ఎక్కడా లేని రాజధాని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో దేశంలోనే నెంబరు 1 రాజధానిని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు వారి సంకల్పానికి మనమందరం సహకరించాలని కోరారు రాష్ట్ర అభివృధ్ధికి సంక్షేమం కోసం రోజుకి 14 గంటలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. భావి తరాల అభివృద్దే అజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రపంచ దేశాలన్నీ పర్యటించి సాంకేతికను నూతన విధానాలన్ని జోడించి రాష్ట్ర అభివృధ్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి మన చంద్రబాబు అన్నారు త్వరలో చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల త్రాగు సాగు నీటి కష్టాలు త్వరలో తీరుస్తున్న ప్రభుత్వం మాది అన్నారు అలాగే గొప్ప విజన్ ఉన్న యువనాయకుడు మన నారా లోకేష్ బాబు అన్నారు ఎంతో అనుభవం చిత్త శుద్ధి ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి అన్నారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం మాది మంత్రి 20 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నూజివీడు నియోజకవర్గంలో రూ,20 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేస్తామన్నారుప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము కూటమి ప్రభుత్వంప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 5 ప్రధాన అంశాలపై చంద్రబాబునాయుడు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు.రాష్ట్రంలో రూ.16 వందల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేదలకు పెన్షన్ ను 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే అందించారన్నారు. వికలాంగులకు రూ,6 వేలు,ఫెంక్షన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అని మంత్రి అన్నారు, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం త్వరలో కల్పిస్తామన్నారు.ఉచిత గ్యాస్ పంపిణీ దీపావళినుండి అందించామని రాష్ట్రంలోని 61 లక్షల మంది వృద్దులు, దివ్యాంగులకు ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు.

# కోడి పందేల స్థావరాలపై దాడులు





బాపట్ల ,జనవరి 13 : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు సోమవారం కోడిపందాల స్థావరాలపై విస్తృతంగా రైడ్ లు నిర్వహించారు. చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతెనవారిపాలెం, కొత్తపాలెం, పిట్లవాని పాలెం గ్రామాల పరిధిలోని కోడిపం దాల స్థావరాలపై చందోలు ఎస్సై స్వామి శ్రీని వాస్, వారి సిబ్బంది రైడ్ చేసి మొత్తం 7గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 5 పందెం కోళ్లను స్వాధీనం చేసుకు న్నారు. చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేటపాలెం గ్రామ శివారులలో కోడిపం దాలు ఆడుతున్న వారిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసు కొని వారి నుండి రెండు పందెం కోళ్లను స్వాధీనం చేసుకో వడం జరిగింది. అడవులదీవి పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంపట్నం మం డలం దిండి పంచాయతీ కేశనవా రిపాలెం గ్రామ పొలాలలో కోడిపందాలు నిర్వహి స్తున్న ము గ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుండి ఒక పందెంకోడిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తూర్పు పాలెం పొలాల్లో రైడ్ చేయగా నలుగురు మనుషులను మరియు రెండు కోళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. చందోలు, చుండూరు, అడవుల దీవి, చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ ల పరిధిల్లో పలు కోడిపందాల స్థావురాలపై నిర్వహించిన దాడులలో మొత్తం 16 మందిని అదుపులోకి తీసుకొని 10 పందెం కోళ్లను స్వాధీన పరుచు కొని, రూ.7,640/- నగదు సీజ్ చెయ్యడం జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా కోడిపందాలు, పేకాట వంటి చట్ట వ్యతిరేక జూద క్రీడల్లో పాల్గొన్న, నిర్వహించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# హరిదాసు అంటే పరమాత్మతో సమానం



బాపట్ల ,జనవరి 13 గుమ్మం ముందుకు వచ్చి నాలుగు బియ్యం గింజలు కూడా వేయలేని పరిస్థితిలో ఉన్నారు మన జనం. సంక్రాంతి ముందు మాత్రమే వీళ్ళు కనపడతారు మళ్ళి సంవత్సరం దాకా రారు. హరిదాసు అంటే పరమాత్మ తో సమానం. శ్రీ మహావిష్ణువు కు ప్రతినిధులు హరిదాసులు హరిదాసుల అక్షయ పాత్రలో బియ్యం పోస్తే మన తెలిసి తెలియక చేసిన ఎన్నో పాపలు తొలగిపో తాయి. హరిదాసు అనగా పరమా త్మతో సమానం మనుషులు ఇచ్చే ధానధర్మాలు అందుకోని వారికి ఆయురారోగ్యాలు భోగభా గ్యలు కలగలని దివించెవారు హరిదాసులు. నెలరోజులు పాటు హరినా మన్ని గానం చేసినందుకు చివరి రోజున స్వయంపాకానికి అందరు ఇచ్చే ధన, ధాన్య, వస్తు దానాలను స్వికరిస్తారు. సూర్యభగవా నుడు ప్రసాదించిన అక్షయ పాత్ర వారి శిరస్సుపై ధరించి పంచలోహ పాత్రగా బావిస్తారు. ధనుర్మాసం నెలరోజులు సూర్యోద యానికి ముందే శ్రీకృష్ణ గోదాదేవిని స్మరించి, తిరుప్పావై పఠించి, అక్షయ పాత్రను ధరించి హరిదాసులు గ్రామ సంచారం ప్రారంభిస్తారు. ఇంటికి తిరిగి వెళ్లే వరకు హరినామ సంకీర్తన తప్ప మరేమి మాట్లాడరు. అక్షయపాత్రను దించరు. ఇంటికి వెళ్ళాక ఇల్లాలు ఆ హరిదాసు పాదాలు కడిగి, అక్షయ పాత్రను దించు తుంది.శ్రీకృష్ణునికి మరోరూపం హరిదాసులని అంటారు పెద్దలు. గొబ్బెమ్మలను ఇంటి ముందు చక్కగా అలంకరించి, హరినామ స్మరణ చేసే వారిని అనుగ్రహించడానికి హరిదాసు రూపం వైకుం ఠపురం నుంచి శ్రీమహా విష్ణువు వస్తాడన్నది ఒక నమ్మకం. హరిదాసు పేద, ధనిక భేదం లేకుండా అందరి ఇంటికి వెళ్తాడు. ఎవరి ఇంటి ముందు ఆగడు. శ్రీమద్రమా రమణ గోవిందో హరీ అంటూ.. ఇంటి ముందు ముగ్గు చుట్టూ ఒకసారి తిరుగుతాడు. గుమ్మంలో ఎవరూ లేకపోతే మరో ఇంటికి వెళ్ళాడు. హరిదాసు ఉట్టి చేతులతో వెళ్ళిపోతే ఐ ఇంటికి అరిష్ట మంటారు పెద్దలు. అందుకే గ్రామాలో హరిదాసుడు వస్తున్నాడంటే ఇంటి యజమానులు గుమ్మలలో ధాన్యంతో సిద్ధంగా ఉంటారు. అక్షయ పాత్రలో బియ్యం పోయడాన్ని శ్రీమహా విష్ణువుకు కానుకగా బహుకరించి నట్లుగా భక్తులు భావిస్తారు. హరిదాసు తల మీద గుండ్రటి రాగి పాత్రను భూమికి సంకేతంగా శ్రీమహావిష్ణువు పెట్టాడనే కథ కూడా ప్రచారంలో ఉంది. హరిదాసు వస్తే ఎన్ని పనులు ఉన్న ఇంటి ముందుకు వచ్చి అక్షయ పాత్రలో బియ్యం పోయండి., మన సంస్కృతిని కాపాడండి.

# కలెక్టర్ బంగ్లాలో అంగరంగ వైభవంగా భోగి మంటలు, రంగవల్లులు, గంగిరెద్దుల ఆటలు...



భీమవరం: సంక్రాంతిని పురస్కరి ంచుకొని తొలి రోజు భోగి సందర్భంగా సోమవారం కలెక్టర్ బంగాళాలో భోగి మంటలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ వేడుకలలో జిల్లా సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బంగళా మొత్తం రకరకాల విద్యుత్ బల్బులతో అలంకరించి, రం గవల్లులను శోభాయమానంగా తీర్చిదిద్దారు. భోగి మంటలు కనువిందు చేయగా, గంగారెద్దులు సందడి చేశాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అన్ని ప్రాంతాల వారు జరుపుకొనే పెద్ద పండుగ సంక్రాంతి అని, ప్రతి ఒక్కరు బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సవాల మధ్య సంక్రాంతిని జరుపుకుంటారన్నారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ ప్రతి ఇంటి ముందు భోగి మంటలు, రంగవల్లుల శోభతో దివ్యత్వం, కళా నైపుణ్యం గోచరిస్తాయన్నారు. స్నానం, దానం, పితృతర్పణం, దేవతలను పూజించడం వంటివి సంక్రాంతి పండుగలో భాగం అన్నారు. సంక్రాంతి పండుగతో జిల్లాలోని ప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనానికి నూతన శోభ ...



భీమవరం ,జనవరి 13 : జె.పి రోడ్ లోని అల్లూరి సీతారామరాజు స్మృతి వనం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులలో రూ.45 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన మ్యూజికల్ ఫౌంటెన్, ఫౌంటెన్సు, బ్యాక్ డ్రాప్, లైటింగ్ సదుపాయాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదివారం రాత్రి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఆజాదిక అమృత్ మహోత్సవాలలో భాగంగా కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో భీమవరం అల్లూరి స్మృతి వనాన్ని ఏర్పాటు చేసుకోవడం, అనంతరం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, కొంత మేర పూర్తి చేయడం, పెండింగ్ లో ఉన్న మిగతా పనులలో మ్యూజికల్ ఫౌంటెన్, ఫౌంటెన్సు, లైటింగ్ తదితర అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ నిరంతర పర్యవేక్షణతో సంక్రాంతి నాటికి పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గతంలో ప్రధాని మోదీ అల్లూరి విగ్రహాన్ని, స్మృతి వనాన్ని ప్రారంభించారని, నూతన హంగులతో ఈ స్మృతి వనం రూపుదిద్దుకున్నదని అన్నారు. భీమవరం అభివృద్ధిలో ఇటువంటి సుందరీకరణ ఎంతో ముఖ్యమని కలెక్టర్ అన్నారు. అలాగే భీమవరం పట్టణంలో ఇప్పటికే సుందరీకరణ పనులను, పార్కులు, ప్రముఖ కూడళ్ళు, పచ్చదనం అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇప్పటికే కొన్ని పనులు పూర్తి చేసుకోవడం, కొన్ని పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రానున్న వేసవి నాటికి భీమవరం అభివృద్ధి కంటికి కనిపించేంత స్పష్టత వస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంతేటి వెంకటరాజు, గాదిరాజు సుబ్బరాజు, సిహెచ్ కృష్ణంరాజు, డాక్టర్ రఘురామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి సంస్కృతి సాంప్రదాయ రీతిలో సంక్రాంతి సంబరాలు



బాపట్ల జనవరి 13 : తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయ రీతిలో సంక్రాంతి సంబరాలను నిర్వహించి ముం దు తరాల వారికి సంక్రాంతి విశిష్టతను తెలియజేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. సోమ వారం భోగి పండుగ సందర్భంగా ముం దుగా శ్రీ మత్ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి దేవ స్థానం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, భోగి మంట వెలిగించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో తులతూగుతూ ఉండాలని కోరు కున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు. సంక్రాంతికి ముందు రోజు జరుపుకునే వేడుక భోగి. ఈ భోగి భోగభాగ్యాలతో పాటు మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను. శీతాకాలపు చల్లటి గాలులను చీల్చుతూ వెలిగించే భోగి మంటలు మీ జీవితంలో సరికొత్త కాంతులు తీసుకు రావాలి. భోగిమంటల్లో ఏ విధంగా పాతదనం కాలిపోయిందో.. మీ జీవి తంలో కూడా ఆటంకాలన్నీ తొలగి పోయి సకల శుభాలు జరగాలి. మీరు తలపెట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటూ..అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. తెల్లవారు జాము నుంచి మొదలైన భోగి మంటల కార్యక్రమంలో తెలుగుదేశం నాయ కులు, కార్యకర్తలు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ సీఎం ఆతిశీకి ఒక్కరోజులోనే 19 లక్షలు.. ఇన్ని డబ్బులు ఎవరిచ్చారు, ఎందుకిచ్చారంటే?




న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ ఆదివారం రోజు ఎన్నికల ప్రచారం కోసం తన వద్ద డబ్బులు లేవని సాయం చేయాలంటూ క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆమె అడిగిన వెంటనే అనేక మంది దాతలు సాయం చేశారు. ఒక్కరోజులోనే మొత్తం 19 లక్షల 26 రూపాయలను అందజేశారు. మొత్తం 443 మంది ఇప్పటి వరకు సాయం చేయగా.. ముందు ముందు మరికొంత మంది కూడా సాయం చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.మరికొన్ని రోజుల్లోనే దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలోనే పోటీదారులు అంతా పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు అనేక హామీలు ఇస్తూ.. ఇతర పార్టీలపై విమర్శలు చేస్తున్నారు. అయితే ప్రచారానికి డబ్బులు లేని కొంత మంది నేతలు.. సాయం చేయమంటూ ప్రజలను కోరుతున్నారు. ఇప్పటికే ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియా ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేయగా అదే బాటలో నడిచారు ఢిల్లీ సీఎం ఆతిశీ.ప్రచారం కోసం తనకు 40 లక్షల రూపాయల ఆర్థిక సాయం కావాలని ఆదివారం రోజు తెలిపారు. ఈక్రమంలోనే సీఎంకు సాయం చేసేందుకు అనేక మంది దాతలు ముందుకు వచ్చారు. ఒక్కరోజులోనే 19 లక్షల రూపాయలు విరాళాలు అందజేశారు. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.డిసెంబర్ 12వ తేదీ రోజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తన వద్ద ప్రచారం చేసేందుకు డబ్బులు లేవని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రజలే తనకు సాయం చేయాలని.. అందుకోసం ఓ క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. అందుకు సంబంధించిన లింక్‌ను కూడా విడుదల చేశారు. అయితే కాల్‌కాజీ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేయబోతున్న ఆమెకు పెద్ద ఎత్తునే దాతలు సాయం చేశారు.ఒక్క రోజులోనే మొత్తం 443 మంది దాతలు తమకు నచ్చినంత డబ్బును విరాళంగా ఇచ్చారు. ఇలా ఇప్పటి వరకు మొత్తం 19 లక్షల 26 వేల రూపాయలు జమ అయ్యాయి. మరొక్క రోజు గడిస్తే.. సీఎం ఆతిశీ కోరిన పూర్తి డబ్బు వచ్చే అవకాశం ఉన్నట్లు పలువురు అంచనా వేస్తున్నారు. ఒక్కరోజులోనే ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు అందాయంటే.. మరొక రోజులో 21 లక్షల కచ్చితంగా వస్తాయని చెబుతున్నారు. చూడాలి మరి ముఖ్యమంత్రి ఆతిశీ కోరిన 40 లక్షల రూపాయలు ఎన్ని రోజుల్లో జమ కానున్నాయని.ఇటీవలే ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియా కూడా ఓ క్రౌడ్ ఫండింగ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించారు. అయితే ఆయనకు ఇప్పటి వరకు ఎంత మొత్తం విరాళాలు వచ్చేయనే దానిపై మాత్రం సమాచారం తెలియరాలేదు. ఇదంతా ఇలా ఉండగా.. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీలో పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత మూడు రోజులకే అంటే ఫిబ్రవరి 8వ తేదీనే ఎన్నికల ఫలితాలను కూడా ప్రకటించనున్నారు.

# ఉద్యోగులకు టీటీడీ 'బ్రహ్మోత్సవ కానుక'.. ఒక్కొక్కరికి ఎంతంటే?

అమరావతి : టీటీడీ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వారికి ఏటా టీటీడీ నగదు కానుక అందజేస్తూ ఉంటుంది. టీటీడీలోని శాశ్వత, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఈ కానుక కింద నగదు చెల్లిస్తుంది. తాజాగా, ఈ చెల్లింపులకు సంబంధించిన ఫైలుపై ఏపీ ప్రభుత్వం సంతకం చేసింది. ఈ మేరకు కూటమి స్కారు ఉత్తర్వులు జారీచేసింది. కేటగిరీల వారిగా ఈ నగదు బహుమతి అందజేయనున్నట్టు పేర్కొంది.తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. 'బ్రహ్మోత్సవ బహుమానం-2024' చెల్లించేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. టీటీడీ పనిచేసే ఉద్యోగులతో పాటు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కింద డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న వారికి ఈ బహుమానం కింద నగదు అందజేస్తోంది. శాశ్వత ఉద్యోగులు ఒక్కొక్కరికి రూ.15,400 చొప్పున, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.7,535 చొప్పున చెల్లించేందుకు అనుమతించింది. టీటీడీ ఉద్యోగులతోపాటు అనుబంధ సంస్థల ఉద్యోగులకు కూడా టీటీడీ బ్రహ్మోత్సవ కానుకగా నగదు పంపిణీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఏటా టీటీడీ ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానం అందజేస్తుం టుంది.కాగా, ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా నేపథ్యంలో టీటీడీ హిందూ ధర్మప్రచారంలో భాగంగా శ్రీవారి నమూనా ఆలయాన్ని అక్కడి నాగవాసుకి ఆలయ సమీపంలోని సెక్టార్-6 వద్ద ఆదివారం ప్రారంభించారు. ఉత్తరాదివాసులకు కుంభమే ళాలో శ్రీవారి వైభవాన్ని తెలియజేసేందుకు ఈ నమూనా ఆలయాన్ని టీటీడీ నెలకొల్పింది. భక్తులు దర్శించుకునేలా దీనిని ఏర్పాటుచేసింది. శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితుల ఆధ్వర్యంలో శ్రీవారి శిలాప్రతిష్ఠ, వాస్తుహోమం, నిత్యహోమం, ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించి ప్రసాదాల వితరణ చేశారు.మరోవైపు, తిరుమలో వైకుంఠద్వార దర్శన ఉచిత టోకెన్ల జారీ ప్రక్రియ తిరుపతిలో మూడు కేంద్రాల్లో జరుగుతోంది. శనివారం నుంచి సోమవారానికి సంబంధించిన టోకెన్ల ప్రక్రియ ఆదివారం ఉదయం పూర్తికాగానే.. 14వ తేదీకి సంబంధించిన టోకెన్ల జారీ చేపట్టారు. సంక్రాంతి రోజు దర్శనానికి సంబంధించి 48,637 టోకెన్లను సాయంత్రం 5 గంటల నుంచి భూదేవి కాంప్లెక్స్, విష్ణునివాసం, శ్రీనివాసం కేంద్రాల్లో పంపిణీ ప్రారంభించారు. రద్దీ తక్కువగా ఉండటంతో మూడు కేంద్రాల్లో వైకుంఠద్వార దర్శన టోకెన్లను భక్తులకు సులభంగా దక్కించుకున్నారు. జనవరి 18 వరకు నిర్విరామంగా టికెట్ల జారీ కొనసాగిం చనున్నారు. ఇక, తిరుమల శ్రీవారిని శనివారం 70 వేల మందికిపైగా భక్తులు దర్శించుకున్నారు. శనివారంతో పోల్చితే కొండపై భక్తుల రద్దీ పెరిగింది. సోమవారం కూడా దర్శనాలకు పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో రద్దీ కొనసాగుతోంది.

# ఏపీకి మరో కీలక ప్రాజెక్టు.. కుదిరిన ఒప్పందం.. దేశంలోనే తొలిసారిగా మన దగ్గరే!



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పరిశ్రమ రానుంది. దేశంలోనే తొలి ప్రైవేట్ సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమ ఏపీలో ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఇండీచిప్ సెమీ కండక్టర్స్ లిమిటెడ్, యిటోవా మైక్రో టెక్నాలజీ లిమిటెడ్ సంస్థలు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో రూ.14000 కోట్లతో సెమీ కండక్టర్స్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మరో కీలక ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. చిప్‌ల తయారీ రంగంలో భారతదేశాన్ని గ్లోబల్ లీడర్‌గా మార్చే క్రమంలో చరిత్రాత్మక అడుగుపడింది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ వేదిక కావటం విశేషం. భారతదేశంలోనే తొలి ప్రైవేట్ సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు కానుంది. ఇందుకోసం ఇండీచిప్ సెమీ కండక్టర్స్ లిమిటెడ్, జపాన్‌కు చెందిన యిటోవా మైక్రో టెక్నాలజీ లిమిటెడ్ కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఎంవోయూ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో రూ.14000 కోట్లతో భారీ సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నారు. ఇదే కనుక జరిగితే దేశంలోనే తొలి ప్రైవేట్ సెమీ కండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీగా ఇది నిలుస్తుంది.హైదరాబాద్‌లో మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. అవగాహన ఒప్పందం జరిగిన విషయాన్ని ఏపీ మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. సుమారుగా 130 ఎకరాల్లో ఈ సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా ప్రత్యక్షంగా 2 వేలు, పరోక్షంగా 10 వేల మందికి ఉపాధి దక్కుతుందని అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద.. రెండున్నరేళ్లలోనే పరిశ్రమను ఏర్పాటు చేసి ఉత్పత్తి ప్రారంభించాలని భావిస్తున్నారు. ఈ తయారీ కేంద్రంలో తొలుత నెలకు పదివేల వేఫర్స్ తయారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అనంతరం రెండు మూడేళ్లలో ఈ సంఖ్యను 50 వేలకు పెంచాలని భావిస్తున్నారు.ఇందులో ప్రధానంగా సిలికాన్ కార్బైడ్ చిప్‌లు తయారీ చేస్తారు. 2024 నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెమీ కండక్టర్ పాలసీని ప్రకటించింది. ఏపీని ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీ కండక్టర్స్ తయారీ హబ్‌గా మార్చాలని ఇందులో లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. అందులో భాగంగానే ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో ఈ సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమకు ఎంవోయూ కుదిరింది. మరోవైపు ఒప్పందం జరిగిన విషయాన్ని ఎక్స్ వేదికగా నారా లోకేష్ వెల్లడించారు. ఇండిచిప్ సెమీకండక్టర్స్ లిమిటెడ్, జపాన్‌కు చెందిన యిటోవా మైక్రో టెక్నాలజీ లిమిటెడ్ భాగస్వామ్యంతో దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీ ఏర్పాటుకు ఒప్పందం కుదిరిందంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు.ఇక్కడ తయారు చేసే సిలికాన్ కార్బైడ్ చిప్‌లు ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనం వంటి వాటికి అవసరమని లోకేష్ ట్వీట్ చేశారు. కర్నూలులోని ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో దీనిని ఏర్పాటు చేస్తున్నట్లు నారా లోకేష్ ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ సెమీ కండక్టర్ హబ్‌గా ప్రోత్సహించేందుకు ఇది ఉపకరిస్తుందని నారా లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. వినూత్న విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రతిభను పెంపొందించడం ద్వారా పరిశ్రమలను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని నారా లోకేష్ తెలిపారు. గ్లోబల్ సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌లో భారతదేశం స్థానాన్ని మరింత మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నామంటూ ట్వీట్ చేశారు.

# భారత్, చైనాను చావుదెబ్బ కొట్టిన అమెరికా-రష్యాపై కోపంతో..!



న్యూఢిల్లీ : అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యా విషయంలో భారత్ ఎంత తటస్థ వైఖరి అవలంబిస్తున్నా అంతర్జాతీయంగా వారిద్దరి మధ్య సాగే పోరు ప్రభావం మాత్రం మనపై పడుతూనే ఉంది. తాజాగా రష్యా చమురు ఉత్పత్తిదారులు, నౌకలపై అమెరికా విధించిన భారీ ఆంక్షలు భారత్ తో పాటు చైనాపై తీవ్ర ప్రభావం చూపబోతున్నాయి. ఉక్రెయిన్ పై యుద్ధం చేస్తున్న రష్యా దూకుడును అడ్డుకునేందుకు అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలో చమురు ధరలు పెంచే అవకాశాలున్నాయి.ఉక్రెయిన్ తో యుద్ధం ప్రారంభించి ఏడాది దాటిపోయినా ఫలితం రాబట్టుకోలేకపోవడం రష్యాకు శాపంగా మారింది. ముఖ్యంగా ఉక్రెయిన్ కు మద్దతిస్తున్న అమెరికా, నాటో దేశాల్ని ఎదిరించి ఈ యుద్ధం గెలవడం రష్యాకు అసాధ్యంగా కనిపిస్తోంది. అదే సమయంలో రష్యా దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకు ఆ దేశం చమురును ఎవరూ కొనకుండా గతంలో అమెరికా ఆంక్షలు విధించింది. అయితే భారత్ మాత్రం ఇవేవీ లెక్కచేయకుండా మిత్రదేశమైన రష్యా వద్ద రాయితీతో మరీ చమురు కొంటోంది.రష్యా చమురు ఉత్పత్తి సంస్థలపై అమెరికా విధించిన ఆంక్షల కారణంగా ఇప్పుడు భారత్, చైనా వారి నుంచి చమురు కొనే పరిస్థితి లేకుండా పోతోంది. దీంతో ఈ రెండు దేశాలు మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, అమెరికాల నుండి మరింత చమురును కొనాల్సిన పరిస్థితి. ఈ పరిణామం సహజంగానే చమురు ధరలు, సరుకు రవాణా ఖర్చులను పెంచుతాయి. దీంతో భారత్, చైనా అంతర్గతంగా చమురు ధరల పెంపుకు సిద్ధం కావాల్సిందే.చమురు ద్వారా రష్యా సంపాదిస్తున్న ఆదాయాన్ని ఉక్రెయిన్ యుద్ధంలో ఖర్చుపెట్టకుండా అమెరికా ఆంక్షలతో అడ్డుకట్ట వేసింది. పాశ్చాత్య ఆంక్షలు, 2022లో గ్రూప్ ఆఫ్ సెవెన్ కంట్రీస్ విధించిన ధరల పరిమితి వల్ల భారత్, చైనాకు చమురు రవాణా చేయడానికి అనేక ట్యాంకర్లు వాడుకున్నారు. అలాగే రష్యా చమురు వాణిజ్యాన్ని యూరప్ నుండి ఆసియాకు మార్చింది. కొన్ని ట్యాంకర్లు ఇరాన్ నుండి చమురును కూడా రవాణా చేశాయి. ఇప్పుడు ఇవన్నీ ఆంక్షల పరిధిలోకి వచ్చేశాయి.కొత్త ఆంక్షల వల్ల రష్యా చమురు ఎగుమతులు తీవ్రంగా దెబ్బతింటాయని, దీని వల్ల చైనా స్వతంత్ర రిఫైనర్లు రిఫైనింగ్ అవుట్ పుట్‌ను తగ్గించుకోవలసి వస్తుందని చైనా చెబుతోంది. అమెరికా ఆంక్షల వల్ల తక్కువ సమయంలో రష్యా నుండి ముడి చమురును సరఫరా చేయడానికి అందుబాటులో ఉన్న నౌకల లభ్యతను గణనీయంగా తగ్గిస్తాయి. సరుకు రవాణా ధరలను పెంచుతాయని అంచనా వేస్తున్నారు.

# పోర్టుల భద్రతపై ఏపీ ప్రభుత్వం ప్రత్యేకమైన మార్గదర్శకాలు



అమరావతి : పోర్టుల భద్రతపై ఏపీ ప్రభుత్వం ప్రత్యేకమైన మార్గదర్శకాలను రూపొందించింది. 2024లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మర్చంట్ షిప్పింగ్ రూల్స్ ఆధారంగా ఈనిబంధనలను ప్రవేశపెట్టారు. మైనర్ పోర్టుల భద్రతను పర్యవేక్షించేందుకు పోర్ట్ ఫెసిలిటీ సెక్యూరిటీ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించింది. ఇందులో భాగంగా కమిటీలో 12శాఖలకు చెందిన ప్రతినిధులు ఉంటారు, కమిటీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు భద్రతా సమీక్షలు జరుగుతుంటాయి, ప్రతి ఆరు నెలలకోసారి సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది.పోర్ట్ సెక్యూరిటీ కమిటీ విభాగంలో..పోర్ట్ ఫెసిలిటీ సెక్యూరిటీ ఆఫీసర్, కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, కేంద్ర నిఘా సంస్థలు, రాష్ట్ర నిఘా సంస్థలు, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ జఒూఖీ, స్థానిక పోలీస్ డిపార్ట్‌మెంట్, ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్, భారత నౌకాదళం, కోస్ట్ గార్డ్ , రాష్ట్ర మేయరిటైమ్ సెక్యూరిటీ కోఆర్డినేటర్.ఇలా 12శాఖలకు చెందిన సభ్యులు పోర్ట్‌లో ఉంటారు. మైనర్ పోర్టుల కమిటీకి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉంటారు. %జజూ% హాజరు కాలేకపోతే, సంబంధిత జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహిస్తారు. ప్రతి ఆరు నెలలకోసారి సమావేశాలు జరగాలి. భద్రతా పరమైన ఆందోళనలు ఉంటే ఎక్కువ సార్లు నిర్వహించుకోవచ్చు.కమిటీ ఏర్పాటుతో, మైనర్ పోర్టుల భద్రతపై గట్టి పర్యవేక్షణ ఉంటుంది. కస్టమ్స్, నార్కోటిక్స్, నిఘా సంస్థలు, నావికాదళం వంటి కీలక సంస్థలు పాలుపంచుకోవడం వల్ల రహదారులు, పోర్టుల ద్వారా జరిగే నేరాలను గుర్తించడంలోనూ, ఇల్లీగల్ రవాణా నివారించడంలో సమర్థత పెరుగుతుంది.. ఆర్థిక వ్యవస్థకు కీలకమైన పోర్టుల భద్రతను నిర్లక్ష్యం చేయకూడదన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ లను ఏర్పాటు చేసింది. వాణిజ్య, రక్షణ, మానవ వనరుల పరిరక్షణ కోసం మైనర్ పోర్టుల భద్రతను కఠినతరం చేయాలంటే %ూఖీూూజ% ఏర్పాటు తక్షనావసరంగా ప్రభుత్వం భావిస్తోంది.కమిటీ ఏర్పాటువల్ల అన్ని శాఖల మధ్య సమన్వయం ఏర్పడుతుందని.. సమావేశాల నివేదికలను సమయానుకూలంగా సమీక్షించుకోవడమే గాకశొ% మానవ వనరులు, సాంకేతిక పరిజ్ఞానంలో మరిన్ని పెట్టుబడులు సమకూరే అవకాశం ఉందిశొ%కొత్త మార్గదర్శకాల అమలుతో ఆంధ్రప్రదేశ్ మైనర్ పోర్టుల భద్రత కొత్త స్థాయికి చేరుతుందని..ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.

# జోరుగా కోడి పందేలు

## చేతులు మారుతున్న లక్షలు - బరులు వద్దనే పేకాటలు - అటువైపు చూడని పోలీసులు



ఏలూరు సిటీ : సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. కోడి పందేలు చూసేందుకు బరుల వద్దకు ప్రజలు భారీగా తరలి వస్తున్నారు. కృష్ణా జిల్లాలో పెద్ద ఎత్తున కోడి పందేల బరులు వెలిశాయి. విజయవాడ నగర శివారులోని రామవరప్పాడు, నున్న, గన్నవరం, అంపాపురం తదితర ప్రాంతాల్లో బరులు ఏర్పాటు చేశారు. కోడి పందేలు రూ.లక్షల్లో జరుగుతన్నాయి. బరుల్లో పందేల గురించి బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. పందెం రాయుళ్లు కత్తులు కట్టి కోడి పుంజులను బరిలోకి వదులుతున్నారు. నగదు తీసుకురాని వారి కోసం బరుల నిర్వాహకులు స్వాట్ క్యాష్ సౌలభ్యం ఏర్పాటు చేశారు. పందేలను వీక్షించేందుకు గ్యాలరీలు సైతం ఏర్పాటు చేశారు. నగర శివారులో రామవరప్పాడు, నున్న గన్నవరం, కొత్తూరు తాడేపల్లి, పాముల కాలువ ప్రాంతాల్లో కోడి పందేలు హెూరా హెూరిగా సాగుతున్నాయి. బరుల వద్దే మద్యం విక్రయాలు చేస్తున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నందిగామలో కోడిపందాల బరులు వద్దని పేకాటతో పాటు ఇతర జుదాలు భారీగా నిర్వహిస్తున్న పోలీసులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. నందిగామలో మూడు చోట్ల, చందర్లపాడులో ఒక చోట కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. కంచికచర్ల మండలం గండేపల్లి వద్ద టెంట్లు ఏర్పాటు చేసి భారీ ఎత్తున పందేలు నిర్వహిస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడి పందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు ప్రారంభించారు. చాలాచోట్ల కోడిపందేలతో పాటు క్యాసినో తరహాలో జూదక్రీడలు నిర్వహించేందుకు ఏర్పాట్లు గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లో క్యాసినో ఆడేందుకు అనుమతించమని పోలీసులు వీటి వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినా నిర్వాహకులు తమ పనికానిచ్చేస్తున్నారు. కొన్నిచోట్ల రెవెన్యూ, పోలీసు అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి. జూద శిబిరాలకు ప్రవేశ రుసుం రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు నిర్ణయించినట్లు తెలిసింది. అన్నిచోట్లా విచ్చలవిడిగా గొలుసు దుకాణాలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా కోడిపందాల్లో కరెన్సీ కట్టలు చేతులు మారుతున్నాయి. ఎగువన ఉన్న పోలవరం నియోజకవర్గం నుంచి దిగువన ఉన్న నరసాపురం నియోజకవర్గం వరకూ కోడి పందేలు జోరుగా సాగుతున్నయి, కాళ్ల మండలం సీసలి, పెదఅమిరం, ఐ.భీమవరం, ఆకివీడు, మహదేవపట్నంతోపాటు ఏలూరు జిల్లా దుగ్గిరాలలోని పెద్ద బరుల్లో జనసందోహం ఎక్కువగా ఉంది. కొన్నిచోట్ల పందెంలో గెలిచిన వారికి ద్విచక్రవాహనాలు బహుమతిగా అందిస్తున్నారు. కోడి పందేలతోపాటు గుండాటలు జోరుగా నిర్వహిస్తున్నారు.

## ప్రజలపై విద్యుత్ ట్రూ అప్ చార్జీల భారాలు రద్దు చేయాలి



కాకినాడ, జనవరి 13బీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ట్రూ అప్ చార్జీలు ఇతర రూపాల్లో వేస్తున్న విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కాకినాడ 37 వ డివిజన్ సుందరయ్య భవన్ వీధిలో విద్యుత్ బిల్లులు భోగి మంటలో వేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సీనియర్ నేత దువ్వ శేషబాబ్జీ, నగర కమిటీ సీనియర్ నాయకులు కె. సత్తిరాజు లు మాట్లాడుతూ గత ప్రభుత్వం అవలంభించిన విధానాలనే ఈ ప్రభుత్వం కూడా అమలు చేస్తుందన్నారు. అదానీ తో జగన్ కుదుర్చుకున్న ఒప్పందాలు చంద్రబాబు అమలు చేయడం వల్లనే స్మార్ట్ మీటర్లు రంగంలోకి వచ్చాయన్నారు. రాష్ట్రంలో అనేక మంది సామాన్యులు సరైన ఉపాధి లేక, కనీస వేతనాలు అందక, ధరలు విపరీతంగా పెరగడం వల్ల కుటుంబ పోషణకు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రజల అత్యవసరాన్ని అవకాశంగా తీసుకుని ట్రూప్ చార్జీలు ఇతర రూపాల్లో విద్యుత్ భారాలు మోపడం తగదన్నారు. 2000 సంవత్సరంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలు, ఆ సమయంలో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజలు సాగించిన ఉద్యమం గుర్తుంచుకుని పాలన సాగించాలన్నారు. ప్రజలపై వివిధ రూపాల్లో వేస్తున్న విద్యుత్ భారాలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. విద్యుత్ బిల్లులను భోగి మంటలో వేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జి. బేబిరాణి తో పాటు నగర కన్వీనర్ పలివెల వీరబాబు, కమిటీ సభ్యురాలు కె. నాగజ్యోతి మరియు చంద్రమళ్ల పద్మ, నర్ల ఈశ్వరి, మేడిశెట్టి వెంకటరమణ, జి. భూలక్ష్మి, గౌరి, లోవ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు...

## సంక్రాంతి ఆబాలగోపాలానికి ఆనంద పర్వం -ఎమ్మెల్యే నానాజీ

కాకినాడ రూరల్ : తరతరాలుగా ఆనందాన్ని పంచుతున్న సంక్రాంతి ఆబాల గోపాలానికి ఆనంద పర్వం అని కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పేర్కొన్నారు.స్థానిక బోటు క్లబ్బ ఉద్యానవనంలో క్లీనర్ గ్రీన్ సొసైటీ- వాకర్స్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నానాజీ మాట్లాడుతూ భక్తిని పెంపొందించడం, ఆరోగ్య సూత్రాలను నేర్పడం,మత సంస్కృతుల పట్ల విధేయత,సమత సామూహిక ఐక్యతలనే వివిధ అంశాలు కూడా సంక్రాంతి పండుగలో ఇమిడి ఉన్నాయని అన్నారు ఈ సందర్భంగా వాకర్స సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానాజీ చేతుల మీదుగా కార్యక్రమ నిర్వాహకులు బోడా ఆనంద్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. భోగిమంట,పొన్నూరు ఆవులు,హరిదాసు, చిలక జోస్యం, కొండదేవర, డు డు బసవన్నలు ఇలా... పలు సాంస్కృతి కార్యక్రమాలతో సంబరాలు అలరించాయి.

## వైకాపా కార్యాలయంలో అంగరంగ వైభవంగా భోగి పండుగ వేడుకలు

జగ్గయ్యపేట :జగ్గయ్యపేట పట్టణం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వైకాపా ఆధ్వర్యంలో ఈరోజు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు .ఈ సందర్భంగా మాట్లాడుతూసాంప్రదాయంగా భోగిమంటలతోటి సంక్రాంతి వేడుకలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరుపుకోవడం జరిగింది అని, అన్నీ మతాల పండగలను కూడా నిర్వహించి జాతి సమగ్రత ను పెంచాలని సూచించారు, కుల మతాలకు అతీతంగా సంప్రదాయ వేషధారణ లో పంచె కట్టుకుని, వేషాలతో పల్లెటూరి వాతారణం తో ప్రతిబింబించింది, రైతులు జరుపుకునే ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని, ఈ పండుగ సుఖశాంతులతోటి అందరూ వర్ధిల్లాలని కోరుకుంటూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ వన్ ని భోగిమంటల్లో దహనం!!

అలాగే రాజకీయ దురుద్దేశంతో పేపర్ల మీద పేరు మార్చవచ్చునేమో గానీ పేద ప్రజల గుండెల్లో ఉన్న వైఎస్ జగన్మోహన్రెడ్డి పేరును మాత్రం మార్చలేరని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వర రావు అన్నారు. పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో నవ రత్నాలలో ఒకటిగా రాష్ట్రంలో 17 వేల జగనన్న కాలనీలు ఏర్పాటుచేసి, 33 లక్షల మందికి ఒకేసారి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. ఆ కాలనీలలో అర్బన్ హెల్త్ సెంటర్లు, స్కూళ్లు, రోడ్లు, పార్కులు, వీధిలైట్లు, తాగునీటి సౌకర్యాలు కూడా ఏర్పాటుచేసి ఏకంగా ఊళ్లోనే నిర్మించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం దానిని జీర్ణించుకోలేక ఆ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పించకుండా ఉండటమే కాకుండా, ఇప్పుడు జగనన్న కాలనీల పేర్లు మార్చి పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ అని జీవో తీసుకు రావడం బాధాకరమన్నారు. ఇది ఎవరో కన్న బిడ్డకు పేరు పెట్టడంలా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ జీవోను వెంటనే వెనక్కు తీసుకోవాలని, ఇప్పటికైనా జీవోని రద్దు చేయాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్, బలుసుపాడు సర్పంచ్ సూరిబాబు, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మన్నెప్పారావు, బిఎస్ఎన్ఎల్ రామారావు, ఉపేందర్ రెడ్డి, వినోద్ కుమార్, గోగుల వెంకయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల అదనపు వసూలు పై కరెంట్ బిల్లులు భోగి మంటలో దగ్ధం నిరసన

కాకినాడ,జనవరి,13: విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు బిగింపులు ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్ల సాధనకై సోమవారం ఉదయం కాకినాడలో స్థానిక ఎస్. అచ్చుతాపురం లో యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భోగిమంటలలో కరెంట్ చార్జీల బిల్లను, యూత్ సంఘం సభ్యులు, సిపిఐ ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా పెంచిన విద్యుత్ చార్జీల బిల్లును తగ్గించాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపులు మానుకోవాలని, ప్రజలపై భారాలు మోపద్దని నినాదాలు చేయడం జరిగింది.ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు అధిక వసూలు పై విద్యుత్ పై సర్ చార్జీలు, అన్ని రకాల టాక్స్ ల పేరుతో బిల్లుపై అధిక ధరలు వసూలు చేస్తున్నారని, విద్యుత్ ఛార్జీల బిల్లలను తగ్గించాలని, సర్ చార్జీల వసూలు అనేక రకాల టాక్స్ వసూలు వసూలు చేస్తూ ప్రజలపై భారాల మోపుతూ సామాన్య ప్రజన్నికాన్ని నడ్డి విరిచి చందంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పాలన ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసలు వాడిన కరెంటు బిల్లు కన్నా ఫిక్సిడ్ చార్జీ, కష్టం చార్జీ, ఈ డి చార్జీ, ఎఫ్కా ఛార్జ్ వన్, టూ, త్రీ చార్జీ, షార్ట్ ఫెయిల్ ఛార్జ్ పేరుతో అనేక రకాలుగా అధిక ధరలు బిల్లులో వసూలు చేస్తున్నారని, పెంచిన విద్యుత్ ఛార్జీల బిల్లులకు నిరసనగా భోగిమంటలో దగ్ధం చేయాలని పిలుపులో భాగంగా కాకినాడ ఎస్. అచ్చుతాపురంలో భోగిమంటలో కరెంట్ బిల్లులను దగ్ధం చేశామని ప్రసాద్ అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండు వైఖరి విడనాడి ప్రజలపై అధిక బారాల తగ్గించి అదనపు చార్జీలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపులను ప్రజలు వ్యతిరేకించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పిలుపునిస్తుందని ఆయన అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు, సబ్సిడీ లు కేటాయించకుండా వారిపై భారాలు వేయడం సిగ్గుచేటని, పాత బకాయిలు వసూలు పేరుతో ప్రజల బారాల మోపడం దారుణమని, కరెంట్ చార్జీలపై అధిక ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని,



లేకుంటే ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాచపల్లి ప్రసాద్, రాజేష్, అన్నవరం, దుర్గా, శ్రీను, చంద్రియ, సూరిబాబు, విజయ్, పోతు రాజు, విష్ణు, రాజేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# సంక్రాంతి జాతర.. ఏపీ వైపు ఎన్ని వాహనాలు వెళ్లాయో తెలిస్తే బిత్తరపోతారు



అమరావతి : ముచ్చటైన మూడు రోజుల సంక్రాంతి పండుగను జరుపుకునేందుకు రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి లక్షలాదిమంది తరలివెళ్లారు. హైదరాబాద్ నుంచి తెలంగాణ, ఏపీలోని వివిధ ప్రాంతాలకు రికార్డు స్థాయిలో ప్రయాణికులు తరలిపోయారు. దీంతో తెలుగు రాష్ట్రాల వారధి హైదరాబాద్ %-% విజయవాడ 65వ జాతీయ రహదారిపై మూడు రోజులపాటు సంక్రాంతి వాహనాల రద్దీ కొనసాగింది. గత ఏడాది రికార్డును బ్రేక్ చేస్తూ ఈసారి పంతంగి టోల్ ప్లాజా మీదుగా వాహనాలు వెళ్లాయి. ఈ టోల్ ప్లాజా మీదుగా ఎన్ని వాహనాలు వెళ్లాయో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.సంక్రాంతి కోసం నగరవాసులు పల్లెబాట పట్టారు. కుటుంబ సభ్యులతో లక్షలాదిమంది ఊరి బాట పట్టారు. రెండు తెలుగు రాష్ట్రాల వారిది హైదరాబాద్ విజయవాడ 65వ జాతీయ రహదారి మూడు రోజులపాటు వాహనాలతో కిక్కిరిసిపోయింది. రికార్డు స్థాయిలో నగర వాసులు ఏపీ, తెలంగాణ పల్లెలకు వెళ్లారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లేందుకు ఈ హైవేపై చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలోని కీసర వద్ద మూడు టోల్ ప్లాజాలు ఉన్నాయి. గత ఏడాది బోగికి ముందు రెండు రోజుల్లో 1.45లక్షల వాహనాలు పంతంగి టోల్‌గేటు మీదుగా వెళ్లినట్లు గణంకాలు చెబుతున్నాయి. ఒక రోజైతే 77 వేల వాహనాలు పంతంగి టోల్ ప్లాజా మీదుగా రికార్డు స్థాయిలో వెళ్లాయి.ఈ ఏడాది కూడా హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల సందడి చేశాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద 16 టోల్ బూత్‌లు ఉండగా, 12 బూతుల ద్వారా వాహనాలను విజయవాడ వైపు పంపించారు. కేవలం నాలుగు టోల్ బూతుల ద్వారా మాత్రమే హైదరాబాద్‌కు వెళ్లే వాహనాలను పంపించారు. ఈసారి మూడు రోజులపాటు పంతంగి టోల్ ప్లాజా వద్ద విరామం లేకుండా విజయవాడ వైపు వాహనాల రద్దీ కొనసాగింది. అయితే గత ఏడాదితో పోల్చితే ఈసారి అంతకంటే ఎక్కువగా రికార్డు స్థాయిలో పంతంగి టోల్ ప్లాజా మీదుగా వాహనాలు ఏపీ వైపు వెళ్లాయి. శుక్రవారం 60 వేల వాహనాలు, శనివారం 83వేల వాహనాలు, ఆదివారం 65వేల వాహనాలు వెళ్లాయి. మొత్తం మూడు రోజులు కలిపి రికార్డు స్థాయిలో రెండు లక్షలకు పైగా వాహనాలు పంతంగి టోల్ ప్లాజా మీదుగా వెళ్లినట్లు టోల్ ప్లాజా నిర్వాహకులు చెబుతున్నారు.

# కోనసీమ జగ్గన్నతోట ప్రభలకు అరుదైన గుర్తింపు.. కేంద్ర ప్రభుత్వ 'ఉత్సవ్' జాబితాలో చోటు



అమరావతి : సంక్రాంతి పండుగ అంటే కోడిపందేలు, హరిదాసుల కీర్తనలు, గొబ్బెమ్మలు ఇవన్నీ. కానీ, కోనసీమలో మాత్రం దీనికి అదనంగా ప్రభల తీర్థం జరుగుతుంది. సంక్రాం తి మూడు రోజుల పాటు జరిగే ఈ తీర్థంలో అంబాజీపేట జగన్నతోట ప్రభలకు విశిష్టత ఉంది. సుమారు 400 సంవత్సరాల కిందట నుంచి ఈ సంప్రదాయం అక్కడ కొనసా గుతోంది. 17 వ శతాబ్ధంలో తీవ్రమైన పరిస్థితులు వచ్చినప్పుడు.. లోక కళ్యాణార్థం అక్కడ 11 గ్రామాల రుద్రులు ఈ తోటలోనే సమావేశంసంక్రాంతి తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ. ఈ పండుగ వేడుకల్లో భాగంగా కోనసీమలో నిర్వహించే ప్రభల ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి ఉత్సవాల్లో ప్రభలతీర్థం ఎంతో అట్టహాసంగా, ఆర్భాటంగా జరుగుతుంది. దాదాపు నాలుగు వందల ఏళ్లుగా కొనసాగుతున్న అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామ జగ్గన్నతోటలో జరిగే ప్రభలతీర్థానికి ఉన్న ప్రత్యేకతే వేరు. ఈ తీర్థానికి తరలివచ్చే ప్రభలు ఎగువ కౌశిక దాటివస్తున్న తీరుచూసి భక్తులు గగుర్పాటుకు గురవుతారు. మకర సంక్రాంతి తర్వాత వచ్చే ఉత్తరాయణ కాలంలో ప్రభలను పొలిమేరలు దాటిస్తే మంచిదని ప్రజల ప్రగాఢ విశ్వాసం.తాజాగా, జగ్గన్నతోట రుద్రప్రభల తీర్థానికి అరుదైన గుర్తింపు లభించింది. కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలోని 'ఉత్సవ్' విభాగంలో ఈవెంట్ అండ్ ఫెస్టివల్స్ జాబితాలో దీనికి స్థానం దక్కింది. ఏకాదశ రుద్రప్రభల తీర్థం విశిష్టతపై ప్రధాని నరేంద్ర మోదీ, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్రసింగ్ శెఖావత్‌కు గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ ఇటీవల లేఖ రాసింది. దీనిని కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, ఈ గుర్తింపు కల్పించింది. 2023 గణతంత్ర వేడుకల్లోనూ ఏకాదశ రుద్రప్రభల నమూనాను ఏపీ శకటంగా ప్రదర్శించారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ దేశవ్యాప్తంగా నిర్వహించే విభిన్న సంప్రదాయ పండుగల జాబితాలో ప్రభలకు చోటు కల్పించడంపై శివకేశవ యూత్ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు.'జగ్గన్నతోట' ప్రభలతీర్థం వైభవానికి ఎంతో విశిష్టత ఉంది. ఉత్తరాయణ మహాపుణ్యకా లంలో సంక్రాంతి కనుమ నాడు మొసలిపల్లి శివారు జగ్గన్నతో టలో జరిగే ఏకాదశ రుద్రుల సమాగమం అత్యంత ప్రాచీన మైంది. చారిత్రాత్మకంగా ప్రాధాన్యత కలిగిన ఈ ఉత్సవం.. పవిత్రమైన సమాగమం. ప్రాచీనకాలంలో మొట్టమొదటిగా ఈ తోటలోనే 11 గ్రామాల రుద్రులు సమావేశమయ్యారని ప్రతీతి. ఈ తోటలో ఎలాంటి గుడి, గోపురం ఉండదు. ఇది పూర్తిగా కొబ్బరితోట. ఈ ఏకాదశరుద్రులు సంవత్సరానికి ఒకసారి ఇక్కడ సమావేశం కావడంతో ఈ తోట విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. హిందూ శాస్త్రాల ప్రకారం.. ప్రపంచం మొత్తం మీద ఏకాదశ రుద్రులు ఒక్కచోట కొలువు తీరేదికీ ఒక్కచోటే అదీ వేదసీమ అయిన కోనసీమలోనే.

# ముఖ్యమంత్రే ఇంటికి వచ్చి కాఫీ చేసిస్తే.. కాదనగలమా! ఇంతకీ ఎవరా మహిళ?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం తిరుపతి జిల్లాలో పర్యటించారు. తిరుపతి జిల్లా తిరుచానూరులో పర్యటించిన ముఖ్యమంత్రి.. పైప్‌లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరా పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఓ ఇంటిని సందర్శించిన చంద్రబాబు.. గ్యాస్ సరఫరా సాగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం గ్యాస్ స్టవ్ వెలిగించి టీ తయారు చేశారు. దీంతో ఆ ఇంట్లోని వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం వారితో కలిసి టీ తాగిన చంద్రబాబు.. కుటుంబం యోగ క్షేమాల గురించి వాకబు చేశారు. సాధారణంగా మన ఇంటికి ఎవరైనా బంధువులు వస్తేనో.. లేదా కొత్తవాళ్లు వస్తే తెగ హడావిడి పడిపోతుంటాం. పైపెచ్చు కొంచెం ఆందోళన కూడా ఉంటుంది. ఏం చేస్తే ఏం వంకలు పెడతారో.. ఏమంటే ఏం వస్తుందోనని కంగారుపడతాం. ఇక మనింటికి ఏ ఎమ్మెల్యేలోనో, ఎంపీనో వస్తున్నాడంటే ఈ కంగారు మరింత పెరుగుతుంది. కానీ తిరుపతి జిల్లా తిరుచానూరులోని ఓ మహిళ ఇంటికి నేరుగా ముఖ్యమంత్రే వెళ్లారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నేరుగా ఓ మహిళ ఇంటికి వెళ్లారు. ఆ కుటుంబం యోగక్షేమాలు వాకబు చేశారు. ఇక సీఎమ్మే నేరుగా ఇంటికి వచ్చేసరికి ఆ కుటుంబం ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. చంద్రబాబుకు ఎదురేగి స్వాగతం పలికారు. హారతులు ఇచ్చి ఇంట్లోకి ఆహ్వానించారు.ఇక ఇంట్లోకి వెళ్లగానే ఏ ముఖ్యమంత్రి అయినా ఏం చేస్తారు.. అక్కడే ఓ చోట కూర్చుని, ఆ ఇంట్లోని వారందరినీ తన ముందేసుకుని, ఎలా ఉన్నారు, ఏం చేస్తున్నారు.. ప్రభుత్వం ఎలా పనిచేస్తోంది.. మీకేమైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ వివరాలు అడుగుతారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించే ప్రయత్నం చేస్తారు. కానీ ఇక్కడ చంద్రబాబు అలా చేయలేదు. నేరుగా వారింటిలోని కిచెన్ వద్దకు వెళ్లారు. అక్కడ ఉన్న ఇంటి ఇల్లాలిని ఏమ్మా ఎలా ఉన్నావ్ అంటూ వాకబు చేశారు. ఆ తర్వాత ఇంట్లో పాలు ఉన్నాయా., కాఫీ పొడి, టీ పొడి ఉన్నాయా అంటూ వివరాలు అడిగారు. దీంతో ఆ మహిళ కాస్త ఆశ్చర్యానికి గురైంది. ఆ సంభ్రమాశ్చర్యాలతోనే ఉన్నాయ్ సర్ బదులిచ్చింది.ఇంకేముంది లైటర్ తీసుకుని స్టవ్ ముట్టించారు చంద్రబాబు.. పాలు, చక్కెర, టీ పొడి ఇలా కలుపుతూ చక్కని, చిక్కనైన టీ తయారు చేశారు. అనంతరం ఇంటి సభ్యులతో కలిసి టీ తాగుతూ వివరాలు కనుక్కున్నారు. ఇదంతా ఎందుకు జరిగిందంటే.. సీఎం చంద్రబాబు తిరుచానూరులో ఇంటింటికీ పైప్‌లైన్ ద్వారా గ్యాస్ పంపిణీ పథకాన్ని ఆదివారం రోజు ప్రారంభించారు. అనంతరం ఓ ఇంట్లోకి వెళ్లి స్టవ్ వెలిగించి టీ పెట్టారు. ఆ ఇంటి సభ్యులతో మాట్లాడారు. అలాగే పైప్‌లైన్ గ్యాస్, సిలిండర్ గ్యాస్ మధ్య తేడా గురించి వివరాలు తెలుసుకున్నారు. ఇక సీఎం స్వయంగా తమ ఇంటికి వచ్చి తన చేతులతో టీ పెట్టి.. తమ సమస్యలను అడగటంతో ఆ కుటుంబం ఆనందంలో మునిగిపోయింది.మరోవైపు తిరుచానూ రులో ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా గ్యాస్ పంపిణీ ప్రారంభించిన తర్వాత సీఎం చంద్రబాబు అక్కడే ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఏపీని త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని అన్నారు. భవిష్యత్‌లో ఇక్కడి నుంచే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులు ఎగుమతి చేస్తామని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ వల్ల అనేక ఉపయోగాలున్నాయని చంద్రబాబు వివరిం చారు. అలాగే రాబోయే రోజుల్లో 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేలా ప్లాన్ చేస్తున్నామని.. ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 5 కంపెనీలను సంప్రదించినట్లు చంద్రబాబు చెప్పారు.

# కోడిపందేల బరుల్లో తొలిసారి - స్పెషల్ ట్రీట్మెంట్..!



అమరావతి : సంక్రాంతి సందడి మొదలైంది. కోడి పందేల బరులు సిద్ధమయ్యాయి. గతం కంటే భిన్నంగా భారీ ఏర్పాట్లతో కోళ్ల సమరం కోసం సై అంటున్నారు. ఇందు కోసం వందల ఎకరాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ తెరలు.. ఫ్లడ్ లైట్లు సిద్దం ఏర్పాటు చేసారు. పందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవ ని పోలీసుల హెచ్చరికలు ఉన్నా.. పెద్ద సంఖ్యలో పందేలు చూసేందుకు ఇతర ప్రాంతాల నుంచి ప్రము ఖుల సైతం తరలి వస్తున్నారు. సంక్రాంతి వేళ గోదావరి పల్లెల్లో భారీ సందడి కనిపిస్తోంది. ఇక, మూడు రోజుల పాటు పండుగ జోష్ కనిపిం చనుంది.సంక్రాంతి వేళ కోడిపందేల కోసం బరులు సిద్ధమయ్యాయి. ముందుగానే కోడి పందేల కోసం ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేసారు. పందేలకు దించే కోళ్ల కోసం మంచి ఆహారం తో పాటుగా ధీటైన పోటీ ఇచ్చేలా తయారు చేసారు. ఇక, బరులను సైతం భారీ ఏర్పాట్లతో సిద్ధమయ్యాయి. గోదావరి జిల్లాల్లో బరుల్లో పెద్ద ఎత్తున స్క్రీన్లు... వీక్షించేందుకు ఏర్పాట్లు.. ఎల్ఈడీ లైట్లతో పాటుగా మంచి వంటకాలతో సై అంటున్నారు. పెద్ద సంఖ్యలో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి మరీ కోళ్లను రెడీ చేసారు. అదే విధంగా పందేలను వీక్షించే వారి కోసం రెస్టు రూమ్స్ .. వారికి కావాల్సిన రుచిరకమైన ఆహారం సిద్దం చేస్తున్నారు.వందల ఎకరాల్లో పందేలను చూసేందుకు వచ్చే వారి కోసం బరుల వద్ద పెద్దఎత్తున కుర్చీలు వేశారు. నిర్వహణ ప్రదేశంలో భారీ ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. గోదావరి జిల్లాలతో పాటుగా ఉమ్మడి క్రిష్ణా. .గుంటూరు జిల్లాల్లోనూ కోళ్ల పందేల బరులు ఏర్పాటయ్యాయి. పందేలు జరిగే ప్రాంతంలో కుర్చీలు, టెంట్లు, ఎయిర్ కూలర్లు పెట్టారు. కాగా, ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కోడి పందేల బరులను పోలీసులు ధ్వంసం చేశారు. పండుగ వేళ జూద క్రీడలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. కోడి పందేల బరులపై డ్రోన్లతో ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు అనేక చోట్ల బరులకు అనుమతి లేదంటూ తొలిగిస్తున్నారు.

# నామినేటెడ్ పోస్టుల విభజన, తాజా లిస్టు - వేతనాలు ఫిక్స్..!



అమరావతి :ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నామినేటెడ్ పదవులకు రెండు కేటగిరీలుగా విభజన చేసింది. ఇప్పటికే రెండు విడతలుగా మూడు పార్టీలకు చెందిన వారికి నామినేటెడ్ పదవులు ఖరారు చేసారు. మూడో జాబితా పైన కసరత్తు తుది దశకు చేరింది. ఇదే సమయంలో పోస్టులు దక్కించుకున్న వారికి వేతనాలు ఖరారు చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయం పైన పోస్టులు దక్కించుకున్న వారిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రభుత్వ నిర్ణయంతో

ఏపీలో కూటమి ప్రభుత్వం మూడో విడత నామినేటెడ్ పదవుల లిస్టు ప్రకటనకు సిద్దం అవుతోంది. ఈ పోస్టుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు/ బోర్డులను రెండు కేటగిరీలుగా వర్గీకరించింది. ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా యాదవ, పద్మశాలీ కార్పొరేషన్లను, రాజమండ్రి, అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లను ఎ కేటగిరిలో చేర్చారు. మిగిలిన కుల కార్పొరేషన్లు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను బి కేటగిరిలో చేర్చడం పట్ల పలు విమర్శలు వినవస్తున్నాయి. ఆర్‌టిసి జోన్ చైర్మన్లను కూడా ఎ కేటగిరి కింద ప్రభుత్వం చేర్చింది.

జీతా భత్యాలు

ఏ కేటగిరి నామినేటెడ్ చైర్మన్‌కు నెలకు రూ.1.25 లక్షలుగా వేతనం నిర్ణయించారు. అలవెన్స్ లు, సహాయ సిబ్బంది నియామకం, వారి జీతభత్యాలు మొత్తమ్మీద నెలకు రూ.2,77,500 డ్రా చేసుకునే అవకాశం కల్పించింది. 'బి' కేటగిరి చైర్మన్లు, బోర్డు చైర్మన్‌లకు నెలకు వేతనంగా రూ.60 వేలుగా నిర్ణయించారు. అలవెన్స్‌లు, సిబ్బంది జీత భత్యాలతో కలిపి మొత్తమ్మీద రూ.1,93,500 నెలకు డ్రా చేసే అవకాశం ఉంది. ఎ కేటగిరిగా పేర్కొన్న విభాగాల్లో డైరెక్టర్‌గా నియమించిన వారికి నెలకు రూ.20 వేలు వేతనంగా పేర్కొంది. బి కేటగిరి డైరెక్టర్లుగా ఎంత వేతనమనే విషయంపై ప్రభుత్వం వెల్లడించాల్సి ఉంది.

మూడో లిస్టు

ఇదే సమయంలో మూడో విడత జాబితా పైన మూడు పార్టీల నుంచి పలువురు ఆశలు పెట్టుకు న్నారు. ఇప్పటికే ఈ లిస్టు పైన దాదాపు క్లారిటీ వచ్చింది. ఎమ్మెల్యే సీట్లు త్యాగం చేసిన వారికి ఈ లిస్టులో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మూడో లిస్టులో కుల సంఘాలతో పాటు కీలకమైన ఆర్‌టిఐ చైర్మన్లు, ఎపిపిఎస్‌సి డైరెక్టర్లు, ప్రెస్ అకాడమీ, ఎస్‌విబిసి ఛానెల్ చైర్మన్, డిజిటల్ కార్పొరేషన్ తో సహా పలు సంస్థల డైరెక్టర్లను ఖరారు చేయనున్నారు. సంక్రాంతి వేళ ఈ జాబితా విడుదల చేస్తారని తొలుత భావించినా.. మరి కొంత సమయం తీసుకొనే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో ఏ , బీ కేటగిరీ వారీగా సంస్థలు- పోస్టుల గురించి ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# Showcasing rural India's resilience and vision for Viksit Bharat 2047

From showcasing GI-certified products to championing organic farming, Grameen Bharat Mahotsav 2025 underscored rural India's vital role in nation buildingRural India, often described as the soul of the nation, has been a cornerstone of India's economic and cultural identity. The Grameen Bharat Mahotsav 2025, organised by NABARD and inaugurated by the Prime Minister, illuminated the remarkable strides made by rural communities.This event brought together policymakers, entrepreneurs, artisans, and thought leaders to celebrate and further the progress of rural India while envisioning a sustainable and inclusive future. Held under the theme 'Building a Resilient Rural India for a Viksit Bharat 2047,' the Mahotsav provided a platform to showcase the diverse achievements of rural India. From GI-certified products and tribal crafts to organic agriculture and women-led entrepreneurship, the festival underscored the untapped economic and cultural potential of rural areas, particularly the North-Eastern region.In his inaugural address, the Prime Minister emphasised the pivotal role of rural India in achieving a Viksit Bharat by 2047. He highlighted the government's focus on enhancing rural infrastructure, promoting financial inclusion, and empowering marginalised communities.The Prime Minister's speech set the tone for the event, reinforcing the idea that the path to India's growth lies in the empowerment of its villages.
NABARD Chairman, Shaji KV, delivered a compelling address, reflecting on the transformative journey of rural India over the past decade.He pointed to significant advancements such as improved infrastructure through the Prime Minister Gram Sadak Yojna, widespread electrification, digital connectivity, and the GI tagging of rural products. These initiatives, he stated, have bridged the gap between rural and urban areas, creating opportunities for inclusive economic growth.The Mahotsav also featured dynamic panel discussions that explored critical aspects of rural development. One panel delved into the potential of organic agriculture, discussing how climate-smart practices can address food security, environmental sustainability, and economic empowerment.



Highlights included the success of the "GOBAR-Dhan" Yojana, which has already established over 2,300 biogas units, and the expansion of the organic agriculture market, now valued at Rs16,800 crore.Another panel emphasised the importance of empowering cooperatives, with NABARD's initiatives in digitising over 67,000 cooperative societies playing a transformative role in making banking more accessible and affordable for rural populations. The event wasn't just about discussions and economic progress—it was also a celebration of India's rich cultural heritage. Vibrant performances brought to life the diverse artistic traditions of rural India.It provided rural entrepreneurs and artisans with access to broader markets, strengthened partnerships between stakeholders, and emphasised sustainable practices.The festival also resulted in actionable policy recommendations, including the promotion of digital literacy, enhanced support for organic farming, and initiatives to boost rural infrastructure and healthcare.As the event concluded, it left a resounding message: the future of India lies in the empowerment of its villages. With the collective efforts of organisations like NABARD and the unwavering support of the government, rural India is poised to lead the nation into a brighter, more sustainable future, aligning perfectly with the vision of Viksit Bharat 2047.

# Vivekananda: A vision for an inclusive world

As we celebrate Swami Vivekananda's birth anniversary, it is crucial to revisit his teachings, not just as historical artefacts but as living ideas relevant for todaySwami Vivekananda, born Narendranath Datta on January 12, 1863, is one of India's most remarkable spiritual leaders and thinkers. His birth anniversary is more than a mere occasion to honour his memory; it is an invitation to reflect on his profound legacy and the enduring relevance of his ideas. While his role in revitalising Hinduism and introducing Indian philosophy to the Western world is well-documented, some aspects of Vivekananda's thought remain less explored yet deeply significant. In a world grappling with numerous social, ethical, and philosophical challenges, his teachings serve as a quintessential guide.Vivekananda was much more than a spiritual icon; he was a pragmatic philosopher who firmly believed in the application of spiritual principles to practical life. His famous assertion that 'service to humans is service to God' exemplifies his view that spirituality should be lived, not merely theorised. He encouraged people to engage in social service, emphasising that true religion manifests in the form of compassion, kindness and action.This perspective feels especially resonant in our modern times, where there is often a disconnection between spiritual practices and real-world issues. Vivekananda's message is a call to integrate spirituality with daily life, urging individuals to act with empathy and responsibility toward others.One of the most forward-thinking aspects of Vivekananda's philosophy was his vision of education. He was deeply critical of the colonial education system, which he believed produced clerks rather than thinkers and visionaries.



For Vivekananda, education was not merely about accumulating knowledge but about developing the whole person—intellectually, morally and spiritually. He emphasized the need for self-reliance and character-building, which he saw as the true objectives of education. In today's educational discourse, which increasingly values holistic development and critical thinking, Vivekananda's ideas are strikingly prescient. His approach encourages educators and policymakers to think beyond conventional curricula, fostering environments that nurture creativity, ethics, and personal growth. At a time when women's rights were severely restricted, he advocated for their education and empowerment, highlighting the significant role women could play in shaping society.He often drew from India's spiritual heritage, pointing to historical examples of women who had achieved great intellectual and spiritual heights. In a world that continues to struggle with gender disparities, Vivekananda's vision offers a timeless reminder of the importance of creating opportunities for all, irrespective of gender. His thoughts encourage us to work towards dismantling barriers and fostering a society where everyone can achieve their potential.

Another fascinating aspect of Vivekananda's thought was his balanced approach to nationalism and internationalism.He was a patriot who deeply loved India, yet his nationalism was inclusive, rooted in the cultural and spiritual wealth of the nation rather than in aggression or exclusion.His famous speech at the Parliament of the World's Religions in Chicago in 1893 exemplified his belief in the unity of humanity. In his view, true patriotism did not mean hostility toward others but an appreciation of one's culture while respecting and learning from others. This approach is particularly relevant today, as we navigate the complexities of national pride in a globalised world. Vivekananda's inclusive nationalism provides a framework for fostering pride in one's heritage while promoting global solidarity. Less commonly discussed, yet equally significant, is Vivekananda's respect for science and rational inquiry. Unlike many of his contemporaries who saw religion and science as oppositional forces, Vivekananda believed they could complement each other. He encouraged the cultivation of a scientific temper, advocating for a worldview that embraced both rationality and spirituality.His open-mindedness toward scientific discoveries and his belief in the power of reason present a balanced perspective that is incredibly relevant in today's age of rapid technological advancement.
Vivekananda's stance reminds us that faith and reason need not be in conflict but can coalesce to enrich our understanding of the world.
Vivekananda was also a pioneer of interfaith dialogue, advocating for the respect and understanding of all religious traditions. He saw the diversity of faiths not as a barrier but as a testament to the multifaceted nature of truth. His inclusive attitude towards different religions stands as a powerful counter to the sectarian violence and religious intolerance that plague many societies today. Vivekananda's vision of interfaith harmony reminds us of the need for empathy and respect in a world often divided along religious lines.His approach encourages us to find common ground and to celebrate the richness that diverse spiritual traditions bring to humanity.
The legacy of Swami Vivekananda is multifaceted.He was a monk, a philosopher, a nationalist, and a reformer, whose ideas continue to inspire millions worldwide. His teachings invite us to reflect on our personal and collective responsibilities, urging us to work towards a world that is more just, compassionate, and inclusive. Vivekananda's emphasis on the practical application of spiritual principles, disagreement with the imposition of vegetarianism, advocacy for education that nurtures the whole person, progressive views on gender, inclusive nationalism, and respect for both science and interfaith dialogue, all remain remarkably relevant.His vision offers solutions to many of the challenges we face today, from educational reforms to gender equality, from religious harmony to ethical living. As we celebrate his birth anniversary, it is crucial to revisit Swami Vivekananda's teachings, not just as historical artefacts but as living ideas that can guide us toward a better future. His message is clear: "Arise, awake" - true greatness lies in the ability to apply timeless principles to the needs of the present, to foster a world where humanity can thrive in all its diversity.Swami Vivekananda's life and work remain a beacon, illuminating the path to a world that values compassion, justice, and the collective wellbeing of all its inhabitants.

# Rising drug menace

Amit Shah's contention that seven per cent of Indians are into substance abuse is an eye-opener; the Govt must act nowIndia is grappling with an escalating threat that cuts across social and economic lines: the increasing prevalence of drug abuse. With seven per cent of the population reportedly engaged in narcotics use, the issue has become a pressing concern for policymakers, law enforcement agencies and society at large. Union Home Minister Amit Shah recently underscored the severity of the problem, describing it as a "cancer" that could destroy the nation's future generations. Speaking at the 'Drug Trafficking and National Security' conference, Shah highlighted the government's intensified efforts against the drug menace. In 2024 alone, narcotics worth Rs 16,914 crore were seized, a record-breaking figure. Comparing the past two decades, Shah noted that from 2004 to 2014, 3.63 lakh kilograms of drugs were seized, whereas from 2014 to 2024, the figure had risen seven-fold to 24 lakh kilograms. Despite this, the drug menace has only increased with even school going children also becoming drug addicts. The discovery of at least 50 illegal labs across the country underscores this issue. With stringent actions against traditional narcotics, there is a worrying shift towards the production and consumption of synthetic drugs, a trend that demands immediate intervention.India's geographical location plays a significant role in its vulnerability to drug trafficking. Positioned near the Golden Crescent (Afghanistan, Pakistan and Iran) and the Golden Triangle (Myanmar, Laos, and Thailand), the country serves as both a transit and a destination hub for narcotics. Social factors such as unemployment, poverty, and peer pressure further exacerbate the issue, especially among the youth, creating a vicious cycle of addiction and criminality. Since 2019, the Modi government has adopted a multi-pronged strategy to tackle the drug crisis. Enhanced enforcement efforts have led to record-breaking seizures, reflecting improved coordination and action against traffickers. However, the drug menace has only increased. India needs to focus on strengthening its law enforcement framework, ensuring that agencies have access to advanced training, technology and resources to dismantle drug networks. The regulation of precursor chemicals must be tightened to prevent their misuse in synthetic drug production. Rehabilitation facilities must be expanded to provide holistic support to those battling addiction, while nationwide public awareness campaigns should be intensified to foster a culture of prevention. The fight against drugs also requires regional and global cooperation. Neighbouring countries must work together to address cross-border trafficking, share intelligence and coordinate enforcement actions. At the domestic level, fostering collaboration between governments, non-profits and local communities is essential to sustain long-term efforts. The drug menace in India is not merely a law enforcement challenge but a societal crisis that demands collective action. The government must step up the efforts before it becomes a full-blown crisis.




# Pioneering meteorology and AQ management

IMD has evolved from focusing on weather forecasting to becoming a key player in climate research, disaster management and air quality monitoringThe completion of 150 years of establishment of the India Meteorological Department (IMD) is a matter of great pride for every Indian. The India Meteorological Department (IMD), established in 1875, has played a pioneering role in meteorological and atmospheric studies in India. Initially focused on weather forecasting and seismology, the Department gradually expanded its scope to include climate research, disaster management, and environmental monitoring. IMD was perhaps the first institution in India to start systematic long-term measurement of solar radiation, precipitation chemistry, ozone, and aerosol optical and physical properties.Recognising the importance of atmospheric composition, IMD became an active partner in global atmospheric environment monitoring and research programs and contributed significantly towards ozone hole, air quality, precipitation chemistry, climate change, solar dimming and brightening research. The Earth's climate system has demonstrably changed since the pre-industrial era. IMD has a key responsibility in understanding the science of climate change and variability as well as adaptation and mitigation strategies. It plays a prominent role in facilitating a broader use of climate information, products and services. IMD has been mandated to operate the national meteorological observing systems; develop and maintain data archives; undertake climate monitoring; and carry out climate diagnostics, climate analysis and climate assessment.All this reliable and authentic data and information collected over 150 years has provided a proper assessment of climate change in India and has also helped in developing policy formulation for adaptation and mitigation measures. The air quality forecast and assessment system helps CAQM and other pollution control authorities in the country to make decisions for air quality management including the implementation of GRAP.The problem associated with air pollution is very complex as many factors contribute to changes in concentrations of the main pollutants. The major factors are anthropogenic emissions, urbanisation, specific topography, emissions sources, environmental factors and meteorology. The advances in computational resources allowed the use of advanced deterministic chemical transport models, leading to more accurate air quality forecasts, replacing the previous empirical and statistical approach which has some limitations.The scientists at India Meteorological Department and Indian Institute of Tropical Meteorology (IITM), Pune, Ministry of Earth Science jointly developed the advanced Air Quality Early Warning System (AQEWS). The advanced modelling framework consists of a high-resolution fully coupled state-of-the-science Weather Research and Forecasting model coupled with chemistry (commonly known as WRF-Chem), and ingest data from satellites on aerosol optical depth, surface data from air quality monitoring stations across India and high-resolution emissions from various anthropogenic and natural sources including dust and stubble burning, to create more accurate initial conditions using state-of-the-art data assimilation techniques, to improve forecasts.The chemical data assimilation is further integrated with dynamical downscaling at a 400-meter resolution to provide a very high spatial resolution air quality forecast for the Delhi region. The prediction part of the system consists of two modelling frameworks, one is based on the NCAR atmospheric chemistry transport model (WRF-Chem) and the second one is based on the Finnish Meteorological Institute model SILAM (System for Integrated modelling of Atmospheric composition). The models take into account the latest land use land cover (LULC) change information over Delhi, background aerosols and pollutants, long-range transport of dust from dust storms and particulate matter from stubble burning. The predictions are now available up to 72 hours lead time at 400 meter resolution and 10 days in advance at 10 km resolution for the Delhi region. The advanced warning system provides (a) an air quality forecast at 400 meters for the Delhi/ NCR region, (b) an air quality forecast on primary and secondary stress of Delhi/NCR at 400 meters resolution, (c) an air quality forecast at 10 km resolution for entire South Asian region, (d) real-time observations of air quality over Delhi/NCR region, (e) details about natural aerosols like dust (from dust storms) and particulate matter using different satellite datasets, (f) Near real-time fire information over India, (g) forecast of the contribution of non-local fire emissions. Consistent efforts are required to further improve the model performance.The field of environmental meteorology has witnessed transformative innovations, with cutting-edge technologies enabling precise, real-time insights into atmospheric dynamics and air quality.The accuracy of air quality forecasts is essential for mitigating the health impacts and economic costs of air pollution. IMD and associated institutions are continuously striving for improvement in environment monitoring and air quality prediction.IMD's historical contributions have not only improved the scientific understanding of India's unique atmospheric conditions but have also played a critical role in global efforts to combat air pollution and climate change.Many compliments to the meteorological community for their hard work in making IMD a global leader in the field of weather and climate.









# పంజాబ్ కింగ్స్ 'కెప్టెన్స్' రికార్డ్ - కొత్త సారధి అతడే



ఐపీఎల్ 2025 మెగా వేలంలో రెండో అత్యధిక ధర పలికిన టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్. పంజాబ్ కింగ్స్ కింగ్స్ అతడిని దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడతడు ఆ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గత సీజన్‌లో సారథిగా కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ట్రోఫీని అందించిన శ్రేయస్ అయ్యర్‌ను ఈ సీజన్ వేలంలో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ మొత్తానికి సొంతం చేసుకుంది. దీంతో ముందుగా ఊహించినట్టుగానే అతడికే సారథ్య బాధ్యతలు అప్పగిస్తున్నట్టు అధికారికంగా ప్రకటించింది.కాగా, 2015లో ఐపీఎల్ అరంగేట్రం చేసిన శ్రేయస్ మొదట దిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2018 సీజన్ మధ్యలో ఆ జట్టుకు సారథిగా అయ్యాడు. వరుసగా మూడు సీజన్ల పాటు ఆ జట్టును ప్లే ఆఫ్స్ చేర్చాడు. ఆ తర్వాత కేకేఆర్ జట్టులోకి మారిపోయాడు.

**ఎక్కువ మంది కెప్టెన్లు ఉన్న జట్టుగా**

ఐపీఎల్ చరిత్రలో ఎక్కువ మంది కెప్టెన్లు మారిన జట్టుగా పంజాబ్ కింగ్స్ నిలిచింది. ఆ జట్టుకు 17 మంది సారథులు వచ్చారు. వీరిలో యువరాజ్ సింగ్, సంగక్కర, జయవర్దనే, గిల్ క్రిస్ట్, డేవిడ్ హస్సీ, బెయిలీ, సెహ్వాగ్, మిల్లర్, మురళీ విజయ్, మ్యాక్స్ వెల్, రవిచంద్రన్ అశ్విన్, %ఖూ% రాహుల్, మయాంక్ అగర్వాల్, శిఖర్ ధావన్, సామ్ కరన్, జితేశ్ శర్మ ఉన్నారు. కానీ ఆ టీమ్ ఇప్పటి వరకు ఒక్క ట్రోఫీని కూడా ముద్దాడలేకపోయింది. ఇప్పుడు తాజాగా శ్రేయస్ కెప్టెన్ అయ్యాడు. చూడాలి మరి అయ్యర్ అయినా పంజాబ్ రాత మారుస్తాడేమో.

**గౌరవంగా భావిస్తున్నా**

'జట్టు నాపై నమ్మకం ఉంచడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. కోచ్ రికీ పాంటింగ్‌తో కలిసి మరోసారి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అని శ్రేయస్ అయ్యర్ మాట్లాడాడు. 2020లో దిల్లీ క్యాపిటల్స్‌కు పాంటింగ్ హెడ్ కోచ్‌గా పని చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో శ్రేయస్ ఆ జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాడు. వీరిద్దరి ఆధ్వర్యంలో ఆ సీజన్‌లో దిల్లీ రన్నర్‌పగా నిలిచింది.

**వేదికలు ఇవే**

2025 ఐపీఎల్ మార్చి 21న ప్రారంభం కానుంది. టోర్నీ ఆరంభ మ్యాచ్ తో పాటు మే 25న జరగబోయే ఫైనల్‌కు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ ఆతిథ్యం ఇవ్వనుంది. సంప్రదాయం ప్రకారమే డిఫెండింగ్ ఛాంపియన్ సొంత మైదానంలో టోర్నీ తొలి, ఆఖరి మ్యాచ్‌లను నిర్వహిస్తారు. 2024లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకుంది. కాబట్టి క్వాలిఫయర్ 2కు కూడా ఈడెన్ ఆతిథ్యం ఇస్తుంది.ఇక ప్లేఆఫ్స్‌లో మొదటి రెండు మ్యాచ్‌లు క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్‌లకు హైదరాబాద్ వేదిక ఉండనుంది. ఐపీఎల్ పూర్తి షెడ్యూలు ఈ నెలలోనే విడుదలయ్యే అవకాశం ఉంది. మొత్తం 2025 ఐపీఎల్ సీజన్‌లో 74 మ్యాచ్‌ల ఉంటాయి.మరోవైపు మహిళల ప్రిమియర్ లీగ్ కోసం బీసీసీఐ నాలుగు వేదికలను ఖరారు చేసింది. ముంబయి, బెంగళూరు, బరోడా, లఖ్‌నవూలలో డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.

# క్రికెట్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ - ఆ ఇద్దరు తిరిగొస్తున్నారు

మరో నెల రోజుల్లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ప్రతిష్టాత్మక మెగా టోర్నీ కోసం ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ ముందు ఆసీస్ కెప్టెన్ కమిన్స్ గాయపడటం ఆసీస్ అభిమానులను ఆందోళనకు గురి చేసింది. అసలు అతడు ఈ మెగా టోర్నీలో ఉంటాడా? లేదా? అని అభిమానులు కంగారు పడ్డారు. తాజాగా ఆ అనుమానాలను తెరదించుతూ అతడి నేతృత్వంలోనే ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు జట్టును ప్రకటించింది. దీంతో ఆసీస్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా, ప్యాట్ కమిన్స్ చాలా రోజులుగా చీలమండ సమస్యతో ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే. టీమిండియాతో జరిగిన బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ తర్వాత అడిడికి ఈ నొప్పి మళ్లీ తిరగబెట్టింది. దీంతో శ్రీలంకతో జరిగబోయే టెస్టు సిరీస్‌కు అతడికి రెస్ట్ ఇచ్చారు. అలానే ఈ నెల చివర్లో కమిన్స్ భార్య రెండో బిడ్డకు జన్మనివ్వనుంది.దీంతో అతడి స్థానంలో శ్రీలంక సిరీస్‌కు స్టీవ్ స్మిత్‌ను కెప్టెన్ గా తీసుకున్నారు. అలా వ్యక్తిగత కారణాలతో శ్రీలంక టూర్‌కు ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. కానీ ఇప్పుడు అతడి నేతృత్వంలోని ఆసీస్ ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగబోతుండటం ఫ్యాన్స్ కు సంతోషాన్ని కలిగిస్తోంది.ఇకపోతే, గాయం కారణంగా టీమిండియాతో జరిగిన సిరీస్‌లో కేవలం రెండు టెస్టులే ఆడిన జోష్ హేజిల్‌వుడ్ కూడా ఛాంపియన్స్ ట్రోఫీకి సెలెక్ట్ అయ్యాడు.కమిన్స్ (కెప్టెన్), నాథన్ ఎలిస్, అలెక్స్ కేరీ, జోష్ హేజెల్‌వుడ్, ఆరోన్ హార్డీ, జోష్ ఇంగ్లిస్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, మార్నస్ లబుషేన్, మ్యాట్ షార్ట్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మిచెల్ స్టార్క్, స్టీవ్ స్మిత్, ఆడమ్ జంపా, మార్కస్ స్టాయినిస్.ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మార్చి 9వ తేదీ వరకు జరగనుంది. గ్రూప్-ఏలో టీమిండియాతో పాటు పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌బీ గ్రూప్-బిలో ఆస్ట్రేలియాతో పాటు ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, అఫ్గానిస్థాన్ జట్లు ఉన్నాయి.న్యూజిలాండ్ జట్టును కూడా ప్రకటించారు. మార్క్ చాప్‌మన్, డేవన్ కాన్వే, రచిన్ రవీంద్ర, నాథన్ స్మిత్, బెన్ సీర్స్, విల్ యంగ్, గ్లెన్ ఫిలిప్స్, కేన్ విలియమ్సన్, టామ్ లేథమ్, లాకీ ఫెర్గూసన్, మ్యాట్ హెన్రీ, మిచెల్ బ్రేస్‌వెల్, మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), డారిల్ మిచెల్, విల్ ఓరౌర్క్.

# 'వీరమల్లు' కాంట్రాక్ట్ కారణంగానే వేరే సినిమాలు చెయ్యలేదు: నిధి అగర్వాల్

అందాల భామ నిధి అగర్వాల్ బిగ్ స్క్రీన్ మీద కనిపించి చాలా కాలమైంది. తెలుగులో సినిమా చేసి దాదాపు మూడేళ్లు గడిచిపోయింది. పవన్ కళ్యాణ్, ప్రభాస్ వంటి ఇద్దరు టాలీవుడ్ స్టార్ హీరోల సరసన 'హరి హర వీరమల్లు', 'ది రాజాసాబ్' వంటి పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తోంది. కానీ అవి రెండూ ఇంకా సెట్స్ మీదనే ఉన్నాయి. ఎప్పుడు రిలీజ్ చేస్తారనేది క్లారిటీ రావడం లేదు. ఇవి కాకుండా నిధి మరే ఇతర ప్రాజెక్ట్ కు సైన్ చేసినట్లు లేదు. కెరీర్ లో ఇంత గ్యాప్ రావడంపై అమ్మడు తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించింది.నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. "నేను గ్యాప్ ఇవ్వలేదు. గ్యాప్ వచ్చింది. ఫస్ట్ లాక్ డౌన్ కు ముందే 'హరిహర వీరమల్లు' సినిమాకు సైన్ చేశాను. ఆ టైమ్ కి గ్యాప్ లేదు. కానీ ఈ సినిమా ప్రాసెస్ జరగడానికి ఆల్మోస్ట్ మూడున్నర నుంచి నాలుగేళ్లు పట్టింది. ఈ సినిమా కంప్లీట్ వరకు వేరే ప్రాజెక్ట్ ఒప్పుకోకూడదని నేను కాంట్రాక్ట్ మీద సైన్ చేశాను. పవన్ కళ్యాణ్ పాలిటిక్స్ లో బిజీగా ఉన్నారు కాబట్టి ఆయన షూటింగ్ కి డేట్స్ ఇచ్చినప్పుడు నేను కూడా అందుబాటులో ఉండాలని ప్రొడక్షన్ టీమ్ కోరింది. అందుకే ఆఫర్స్ వచ్చినా నేను వేరే సినిమా ఏదీ చేయలేదు. షూటింగ్ స్టార్ట్ చేసిన తర్వాత మరో లాక్ డౌన్ వచ్చింది. చాలా టైమ్ పట్టింది. ఇక్కడ ఎవరి తప్పూ లేదు" అని తెలిపింది."రాజాసాబ్ లో నటించే అవకాశం వచ్చినప్పుడు, ఇలాంటి బిగ్ ఫిల్మ్ లో భాగం కావాలని, ఈ సినిమా వదులుకోకూడదు అని నిర్ణయించుకున్నాను. 'హరి హర వీరమల్లు' మూవీ టీమ్ తో మాట్లాడితో, 'ఓకే సినిమా చేసుకోండి, ఏం చేద్దామనేది తర్వాత ఆలోచిద్దాం' అని చెప్పారు. కానీ ఇప్పుడేమో అనుకోకుండా డేట్స్ అన్నీ క్లాష్ అయ్యాయి. సో నేను వేరే ప్రాజెక్ట్ చేయకూడదని సైన్ చేశాను కాబట్టే సినిమాలు చేయలేదు. మొదటి రోజు నుంచే వీరమల్లు చిత్రం మీద నాకు చాలా నమ్మకం వుంది. రాజాసాబ్, వీరమల్లు రెండూ వేటికవే భిన్నమైన సినిమాలు" అని నిధి చెప్పింది. 2025 తనకు బాగా కలిసొస్తుందని ఆశిస్తున్నానని తెలిపింది.తనతో పాటు వచ్చిన హీరోయిన్లు చాలా సినిమాలు చేస్తుంటే, తాను మాత్రం ఇలా స్టక్ అయిపోయినందుకు చాలాసార్లు బాధ పడ్డానని నిధి అగర్వాల్ చెప్పింది. "ఆ అమ్మాయి నీ ప్లేస్ కొట్టేసింది.. ఈ అమ్మాయి చాలా సినిమాలు చేస్తోంది అంటూ నా చుట్టూ ఉన్నవారు చెప్పేవారు. నాకు మామూలుగా ఇలాంటి థాట్స్ రావు. కానీ ఎప్పుడైతే అందరూ నాతో చెప్పడం వల్ల నిజమే కావచ్చు కదా అనే ఆలోచన వచ్చేది. ఎవరైనా నా ప్లేస్ తీసుకున్నారంటే, అది నా ప్లేస్ కాదని అర్థం. అది వాళ్ళకి రాసిపెట్టి ఉందని అనుకోవాలి అంతే. నిజాయితీగా చెప్పాలంటే చాలాసార్లు నాకు బాధగా అనిపించింది. నాతో సహా ఇక్కడ ఎవరి తప్పూ లేదు. టైమ్ అంతే. టైమ్ వస్తే నువ్వు ఏమి చేసినా వర్క్ అవుతుంది. నీ టైమ్ కానప్పుడు ఏది చేసినా వర్కవుట్ అవ్వదు. నేను డెస్టినీ, దేవుడు, టైమ్, మ్యాజిక్.. అన్నీ నమ్ముతాను" అని పేర్కొంది."లాక్ డౌన్ తర్వాత పవన్ కల్యాణ్ పొలిటికల్ క్యాంపెయిన్ కి వెళ్లడం వల్ల షూటింగు చేయడం కుదరలేదు. ఆ గ్యాప్ లో నాకు చాలా ఆఫర్లు వచ్చాయి. వాటిల్లో కొన్ని నేను చేసేవి ఉన్నాయి.. చేయకూడనివి ఇంకొన్ని ఉన్నాయి. కానీ నాకు ఆ ఒక్క ప్రాజెక్ట్ మీద విశ్వాసం, నమ్మకం ఉన్నాయి. ఆ సినిమా వచ్చినప్పుడు వేస్ట్ అయిన టైం, నేను కోల్పోయిన సంవత్సరాలు, వదులుకున్న ఈవెంట్స్, కార్చిన కన్నీళ్ళు.. అన్నిటినీ మర్చిపోయేలా చేస్తుందని భావిస్తున్నాను" అని ఇస్మార్ట్ బ్యూటీ చెప్పింది. ఈ గ్యాప్ లో చాలాసార్లు ఏడ్చానని తెలిపింది. నిస్సహాయరాలిగా ఉన్నానని అనుకున్నప్పుడు ఏడ్చాను. పరిస్థితులను మార్చడానికి నా చేతిలో ఏమీ లేదు. నేనే కాదు, ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి అదని పేర్కొంది. ఆ సమయంలో మనీ ప్రాబ్లమ్ రాలేదని.. బ్రాండ్ ప్రమోషన్స్, ఇన్స్టాగ్రామ్ పోస్టులు, యాడ్స్ , ఈవెంట్స్ ద్వారా డబ్బు సంపాదించానని చెప్పుకొచ్చింది



# రాశీఖన్నాకి హీరోల్ని దేవుళ్లు చేయడం ఇష్టం లేదా!



రాశీఖన్నా టాలీవుడ్ లో నటిగా రాణించాలని ఎలాంటి పోరాటం చేసిందో చెప్పాల్సిన పనిలేదు. హీరోయిన్ గా ఎన్నో చిత్రాల్లో నటించింది. కానీ ఫలితాలు మాత్రం ఆశించిన విధంగా రాలేదు. స్టార్ హీరోలతో నటించినా? కలిసి రాలేదు. టాలీవుడ్ లో దాదాపు ఎనిమిదేళ్ల పాటు సినిమాలు చేసింది. రెండున్నరేళ్లగా టాలీవుడ్ లో కనిపించలేదు.అవకాశాలు రాకపోవడంతో తమిళ, హిందీ చిత్రాలపై దృష్టి పెట్టి ముందుకెళ్తుంది.అక్కడా సరైన ఫలితాలు రావడం లేదు. టాలీవుడ్ లో మడి కట్టుకుని కూర్చున్నా? హిందీలో మాత్రం బికినీ, లిప్ లాక్ ప్రయత్నాలు చేసినా పనవ్వలేదు. చేసిన సినిమాలు నిరాశనే మిగులుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమ్మడు సౌత్ ఇండస్ట్రీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. దక్షిణాదిన సినిమా అభిమానులు ఎక్కువని...ఇక్కడ హీరోలను దేవుళు ్లగా కోలుస్తారంది. సినిమా రిలీజ్ రోజును ఓ పండగా రోజులా భావిస్తారంది. సౌత్ ఆడియన్స్ తినడం మానేస్తారేమో కానీ సినిమాలు చూడటం మాత్రం ఆపరని అంది.అదే నార్త్ లో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుందంది. సినిమాలు పక్కనబెట్టి మిగతా వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారంది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సౌత్ లో పనిచేసినంత కాలం ఇలాంటి కామెంట్లు ఎక్కడా కనిపించవు. పరిశ్రమను వదిలి వెళ్లిన తర్వాత మాత్రం అక్కసు వెళ్లగక్కుతుంటారు. గతంలో రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఇలాగే వ్యాఖ్యానించింది.పాన్ ఇండియా సినిమాల్లో తమకు అవకాశాలు ఇవ్వడం లేదని... ప్రతిభావంతులకు అలాంటి ప్రాజెక్ట్ ల్లో అవకాశాలు రావని వ్యాఖ్యానించింది. అప్పట్లో అవి నెట్టింట వైరల్ అవ్వడంతో? రకుల్ పై సోషల్ మీడియాలో నెగిటివిటీ పెరిగింది. ఆ తర్వాత కొన్ని రోజులకు తన వ్యాఖ్యల వెనుక కారణం అది కాదని సర్దుకునే ప్రయత్నం చేసింది.

# స్టార్ హీరోయిన్‌కు ఇదే చిట్ట చివరి ఛాన్స్

కొన్నేళ్ల పాటు టాలీవుడ్ లో అగ్ర కథానాయికగా కెరీర్ ని సాగించింది పూజా హెగ్డే. టాలీవుడ్ అగ్ర హీరోలందరి సరసనా నటించింది. ప్రభాస్, చరణ్, ఎన్టీఆర్, మహేష్, నాగచైతన్య, అఖిల్ సహా టాప్ హీరోలు అవకాశాలిచ్చి ఎంకరేజ్ చేసారు. అయితే అనూహ్యంగా తన కెరీర్ డౌన్ ఫాల్ మొదలైంది. టాలీవుడ్ లో కొన్ని అవకాశాలు వచ్చినట్టే వచ్చి ముఖం చాటేసాయి. అదే సమయంలో పూజా తన స్టాఫ్ కి జీతభత్యాలు విలాసాల పేరుతో నిర్మాతల నుంచి భారీగా డబ్బు డిమాండ్ చేస్తోందని విమర్శలు వెల్లువెత్తాయి.కారణం ఏదైనా టాలీవుడ్ నుంచి పూజా అనూహ్యంగా ఎగ్జిట్ అయింది. కోలీవుడ్ లోను అగ్ర హీరోలు అవకాశాలిచ్చినా కానీ సరైన విజయం దక్కక రేసులో వెనకబడిపోయింది. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రమే నటిస్తోంది. అక్కడ కూడా అరకొర అవకాశాలే. రోషన్ ఆండ్రూస్ దర్శకత్వం వహించిన %-%దేవా%-%లో పూజాకు అవకాశం దక్కింది. ఇందులో షాహిద్ కపూర్ లాంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం లభించింది. కానీ ఇది కూడా తనకు అంతగా కలిసిరాదని అర్థమైపోతోంది.ఇందులో షాహిద్ డామినేషన్ ముందు ఏదీ నిలబడటం లేదు. ఇతర నటీనటులు అస్సలు కనిపించడం లేదు. అతడు రౌడీ పోలీస్ పాత్రలో ఇరగదీస్తున్నాడు. షాహిద్ గెటప్, డ్యాన్సులు, యాక్షన్, మాసిజం ప్రతిదీ విజువల్ గా హైలైట్ కావడంతో పూజా హెగ్డే అంతగా హైలైట్ కాలేదు. టోన్ డౌన్ గా చూపించడం చూస్తుంటే, ఈసారి కూడా తనకు గుర్తింపు దక్కడం కష్టమనే తేలిపోయింది. ఇటీవల భాసద్ మచ్చా అనే పాటను విడుదల చేశారు. దీనిలో షాహిద్ ఎనర్జిటిక్ స్టెప్పుల ముందు ఇంకేదీ నిలబడలేదు. అతడు బేసిగ్గానే అద్భుతమైన డ్యాన్సర్ కావడంతో ఇతర పాత్రలు హైలైట్ గా కనిపించడం లేదు. పూజా పాత్రను పూర్తిగా హైడ్ చేసినట్టుగా కనిపిస్తోంది. భారీ యాక్షన్ చిత్రం దేవా విజయం సాధిస్తే, అది పూజాకు మరో అవకాశం ఇస్తుంది. లేదంటే ఇదే చిట్టిచివరి అవకాశంగా భావించాల్సి ఉంటుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST.(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,

EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM